

Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 279

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

శనివారం 12-1-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు



భారత్‌చైనా సరిహద్దుసమస్యపైనెహ్రూతోసిరిమావో చర్చలు ప్రారంభం

కొలంబో ప్రతిపాదనల పరిశీలనకు దాదాపు 2 గంటలసేపు సమావేశం

సంభాషణలద్వారా సమంజస పరిష్కార సాధనకు సింహళ ప్రధానమంత్రి ప్రయత్నం

న్యూఢిల్లీ, జనవరి 11 :

భారత-చైనా తగాదాను సమాలోచనలద్వారా పరిష్కరించే నిమిత్తం కొలంబోలో జరిగిన ఆరు తటస్థ రాజ్యాల సమావేశంచేసిన నిర్ణయాలనుగూర్చి చర్చించడానికి సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నేటి ఉదయం గం 11-10 లకు ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకున్నారు.

శ్రీమతి బండారనాయకే కొలంబో సమావేశం పంపిన దూతగా చైనాలో తమ పర్యటన ముగిందుకుని గత సాయంత్రం న్యూఢిల్లీకి వచ్చిన సంగతి తెలిసినదే.

సింహళప్రధాని ఈ ఉదయం విదేశీ వ్యవహారాలశాఖ కార్యాలయానికి రాగానే, ఆ శాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్, కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, కామన్వెల్తు కార్యదర్శి శ్రీ వై. డి. గుణదీవియా ఆమెకు స్వాగతం చెప్పారు.

శ్రీ నెహ్రూ తమ గది ద్వారం వద్దకు వచ్చి శ్రీమతి బండారనాయకేకు స్వాగతమిచ్చారు. ఫోటోగ్రాఫులు తీయించుకున్న తరువాత ప్రధానమంత్రు లిరువురు తమ సలహాదారులతోపాటు చర్చలకు ఉపక్రమించారు.

ఈ చర్చలు సుమారు రెండు గంటలపాటు కొనసాగాయి.

సింహళ ప్రధానితోపాటు ఆమె పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఫిలిక్స్ ఆర్. డి. యస్. బండారనాయకేకూడా చర్చలలో పాల్గొన్నారు.

భారతదేశం తరఫున శ్రీమతి లక్ష్మీమీనన్, విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ, శ్రీయుతులు ఎం. జె. దేశాయ్, వై. డి. గుణదీవియా పాల్గొన్నారు.

శ్రీమతి బండారనాయకే భారతదేశంలో జరుపుతున్న పర్యటనను పురస్కరించుకుని శ్రీమతి విజియన్ బండారనాయకే చైనాలోని సింహళ రాయబారి శ్రీ ఎ. బి. పెరిరా బర్మాలోని సింహళ రాయబారి శ్రీ జి. ఎస్. పెయిరిస్, ప్రధానమంత్రి కార్యదర్శి శ్రీ ఆర్. బి. పీరిస్, ఆంతరంగిక కార్యదర్శి డా॥ ఎం. రత్నాటూ కూడా ఆమెవెంట వచ్చారు.

నేటిఉదయం శ్రీ నెహ్రూను కలుసుకునే ముందు శ్రీమతి బండారనాయకే, ఘనా న్యాయశాఖామంత్రి శ్రీ కోపి అసాంటే ఒఫోరి-అట్టాతో సమాలోచనలు జరపారు.

ఈ మధ్యాహ్నం ఆమె విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్‌తోనూ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్‌తోనూ కూడా చర్చలు జరుపుతారు.

ప్రధానమంత్రి కార్యాలయంవద్ద వేచివున్న పలువురు పత్రికా విలేఖరులు ప్రశ్నించినా, తాము జరిపిన చర్చలనుగూర్చి చెప్పడానికి శ్రీమతి బండారనాయకే నిరాకరించారు.

మీరు ఆశాభావంతో ఉన్నారా? అని ప్రశ్నించగా "నాకెప్పుడూ ఆశాభావం ఉండనే ఉన్నది. లేకపోతే నేను ఇక్కడకువచ్చి ఉండను" అని ఆమె సమాధానం చెప్పారు.

నెహ్రూ-సిరిమావో చర్చలు

కొందరు విలేఖరులు శ్రీనెహ్రూ చుట్టూ గుమిగూడి కొలంబో ప్రతిపాదనలలో "స్పష్టంగాలేని" అంశాలపై శ్రీమతి బండారనాయకేవద్ద వివరణ పొందగలిగారా? అని ప్రశ్నించారు.

ప్రధానమంత్రి ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ చర్చలు జరుగుతున్న సమయంలో ఏమైనా చెప్పటం ఉచితం కాదన్నారు. మా సమాలోచనలు ముగిసిన తరవాత వాటినిగూర్చి చర్చించుకోవచ్చు. అప్పుడు మేము మీతో తప్పకుండా మాట్లాడుతాం" అని వారు తెల్పారు.

పెకింగ్‌లోని భారత రాయబారి కార్యాలయం వ్యవహార్తద్వారా చైనాప్రధాని శ్రీ చౌ ఎన్ లై పంపిన సందేశమేమిటని అడుగగా, అది శుభాకాంక్షలు తెల్పుతూ నోటిమాటగా పంపిన సందేశమేకాని మరేమీకాదని శ్రీ నెహ్రూ చెప్పడించారు.

శ్రీమతి బండారనాయకే కారులో ఎక్కించి పంపినతరువాత ప్రధానమంత్రి విలేఖరులతో మాట్లాడుతూ "మీబారినుంచి తప్పించుకునేందుకు ఆమె లిఫ్టుఎక్కి క్రిందికి వెళ్లిపోయేవారేగాని, నే నే వద్దన్నాను." అని చలోక్తిగా అన్నారు.

గాంధీజీ సమాధికి సిరిమావో శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, జనవరి 11 : శ్రీలంక ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండార నాయకే నేటి ఉదయం రాజఘాట్‌కు వెళ్ళి గాంధీజీ సమాధివద్ద శ్రద్ధాంజలి ఘటించారు.

సమాధి పరిసరాలు రెండు సంవత్సరాల క్రితం తాము మాసినప్పటికీ ఇప్పటికీ చాలా మార్పువెందాయని ఆమె అన్నారు.

ఘనా న్యాయమంత్రి కోఫీ అసంతి ఒఫోరి అట్టా కూడా నేటి ఉదయం రాజఘట్ వెళ్ళి గాంధీజీ సమాధివద్ద శ్రద్ధాంజలి ఘటించారు.

టిబెట్ యువజనుల్లో సంప్రదాయ జీవనం

చైనా ఆందోళన: వెట్టిచాకిరీ నూరిపొయ్యడానికి సన్నాహాలు

గాంగ్‌టాక్, జనవరి 11 :

టిబెట్‌లో యువజనులలో సాంప్రదాయ జీవనంపట్ల భక్తి శ్రద్ధలు ఇంకా వదలకపోవడము, తాము ఎంతగా "బుద్ధి తెలిసినవారు తిరిగి అదేజీవన విధానాన్ని అవలంబిస్తూ వుండటము, చైనావారికి మహా ఆందోళనను కల్గిస్తున్నది.

ఈ సమస్య ఇప్పుడు ఇంకా తీవ్రరూపం ధరించడానికి కొన్ని కారణాలు పేర్కొనబడుతున్నవి. (1) టిబెట్టు యువజనులకు ఏపని యందు తగిన ప్రోత్సాహం లభ్యంకావడంలేదు (2) పని ఎంత ఘోరంగా వుంటున్నదంటే వారికి విశ్రాంతి అన్నది, వినోదానుభం అన్నది లేకుండాపోతున్నది.

అందువల్ల ఇప్పుడు ఈ యువజనులను మరమ్మత్తు చెయ్యడానికి టిబెట్టులోని చైనా రాజకీయాధికారి జనరల్ టాన్-కుఆన్-సాన్ వారిని చైనీయ సంస్కృతైన యువజనాగ్రగామి సంఘాలలోను, యువజన బృందాలలోను, యువ కమ్యూనిస్టు సమాజాలలోను చేరవలసిందిగా ప్రోత్సహిస్తున్నారు.

ఈ మధ్య లాసాలోను ఈ యువకులనుచేర్చి టిబెట్టు సైనికప్రాంతపు సంఘం రాజకీయాధికారి శ్రీ షెన్ షావోటుంగ్, వారిని "కామ్రేడ్ వాంగ్రు" అధ్యయనం చెయ్యవలసిందని, 'యేనాన్ కృషివద్ధతి'ని అవలంబించవలసిందని హెచ్చరించారు.

"యేనాన్ కృషివద్ధతి" అంటే అల్ప జీవనంతో అధికమైనపని చెయ్యడం.

ఇప్పుడు ఈ "యేనాన్ పద్ధతి"ద్వారా టిబెటన్‌లకు సుఖంలేని వెట్టి చాకిరీని మారి పొయ్యాలని కమ్యూనిస్టులు ఆశిస్తున్నట్లు తెలియవస్తున్నది.

ఇందుకు ముదరాగా యువతులు, యువకులు కలిసికుండే ఏర్పాట్లకు చైనావారు అంగీకరిస్తున్నట్లు తెలుస్తున్నది.

క్షుద్బాధ నిర్మూలన సప్తాహం

ప్రపంచమంతటా మార్చి 21 నుంచీ జరిపే ఏర్పాటు

రోమ్, జనవరి 11 : ప్రపంచ మంతటా క్షుద్బాధ నివారణసప్తాహం మార్చి 21 నుంచీ జరపాలని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్, ప్రపంచ ఆహారవ్యవసాయ సంస్థ ప్రధానాధికారి బి. ఆర్. సేన్ నిన్న నిర్ణయించారు.

ప్రపంచంలో ఆకలి దారిద్ర్యాలను నిర్మూలించేవిషయం చర్చించేందుకు జూన్‌లో వాషింగ్టన్‌లో జరిగే ప్రపంచ మహాసభకు ఈ సప్తాహం పూర్వరంగాన్ని సిద్ధపరుస్తుంది. ఆ మహాసభలో 100 దేశాలవారు పాల్గొంటారని అనుకొంటున్నారు.

బంగారం ఉత్పత్తి: అపూర్వాభివృద్ధి

గత సంవత్సరం 495 లక్షల ఔన్సులు

వాషింగ్టన్, జనవరి 11 : ప్రపంచం మొత్తంమీద బంగారం ఉత్పత్తి గత సంవత్సరం అపూర్వంగా అభివృద్ధి అయింది. 1: 732 మిలియిన్‌డాలర్లు విలువచేసే, 495 లక్షల ఔన్సుల బంగారం ఉత్పత్తి అయింది, వరుసగా 9 ఏండ్లనుంచీ బంగారం ఉత్పత్తి పెరుగుతూనే వుంది.

బంగారం ఉత్పత్తిచేసే ముఖ్యదేశాలు దక్షిణాఫ్రికా, కెనడా, ఘనా, అమెరికా గత సంవత్సరం చివరి నూరుదినాలలో ఉత్పత్తి తగ్గినా దక్షిణాఫ్రికాలో ఉత్పత్తి అలోటును కూడా భర్తీచేసేటంతగా హెచ్చింది.

వెండి 1962 లో 235. 2 మిలియన్ ఔన్సులు ఉత్పత్తిఅయింది. ఇది అత్రితం సంవత్సరంకంటే 1· 5 మిలియన్ ఔన్సులు ఎక్కువ. ఇప్పటివరకూఅందిన వివరాలనుబట్టి వెండి ఉత్పత్తి అమెరికా, మెక్సికో, పెరు, ఆస్ట్రేలియాలో పెరిగింది. కెనడా, బర్మా, కాంగో, దక్షిణ రొడీషియా, నైజీరియా ఆఫ్రికాలలో తరిగింది. రష్యాలోకూడా ఉత్పత్తి హెచ్చివుంటుందని అనుకొంటున్నారు.

షోంబే అదౌలా హెచ్చరిక

కోల్వీజీ ప్రాంతంలోని పరిశ్రమలను నిర్వంసం చేయడానికి ప్రయత్నిస్తే కఠినమైన చర్యలు తీసుకోగలమని కాంగో ప్రధానమంత్రి

శ్రీ సిరిల్ అదౌలా గతరాత్రి కటాంగా నాయకుడు శ్రీ షోంబేకు హెచ్చరిక చేశారు.

శ్రీ షోంబే కేవలం వ్యక్తిగత కారణాలను పురస్కరించుకుని విధ్వంసక విధానానికి పూనుకున్నారని ప్రధానమంత్రి తమ రేడియో ప్రసంగంలో ఆరోపించారు.

శ్రీ షోంబే "ఉన్మాదంతో బాధ్యతారహితంగా ఆమోదిస్తున్న విధానం" నుంచి దేశసంపదను కాపాడవలసిన "పవిత్రమైన బాధ్యత" లియొపాల్డ్‌విల్లీ ప్రభుత్వంమీద ఉన్నదని కూడా శ్రీ అదౌలా చెప్పారు.

బంచ్ ఆశాభావం

న్యూయార్క్, జనవరి 10: కాంగోలో కటాంగా విలీనీకరణ ఏనాటికైనా జరిగితీరుతుందనటంలో తమకేవాడు సందేహం కలుగలేదని నిన్నరాత్రి కటాంగానుంచి తిరిగివచ్చిన సమితి ప్రత్యేక రాజకీయవ్యవహారాల ఉప కార్యదర్శి డా॥ రాల్ఫ్ బంచ్ చెప్పారు.

"బల్వపయోగంతో నిమిత్తం లేకుండానే సమితిదళాలు కాంగోలో రాకపోకల స్వేచ్ఛను సాధించుకుంటాయి. కాని జోడర్‌విల్లీలో పరిస్థితి జాగ్రత్తగా అంచనా వేస్తున్నప్పటికీ, కటాంగా నాయకుడు ఇప్పుడు సమితితో సహకరిస్తున్నందువల్ల, ఆ చర్యలు సఫలం కావచ్చునన్న భావం ఇక్కడ గోచరిస్తోంది.

కటాంగా ఫ్రాంకులు: కసవూబూ ప్రకటన

లియొపాల్డ్‌విల్లీ, జనవరి 10 : కటాంగా ఫ్రాంకులను ఇకమీదట ఫ్రాంకులు అనేఅనవలసి ఉంటుందని ప్రకటిస్తూ, కాంగో అధ్యక్షుడు శ్రీ జోసెఫ్ కసవూబూ ఈ వేళ ఒక ఆర్డినెన్స్ జారీచేశారు.

కటాంగా ఫ్రాంకులు నస్తుతానికి దక్షిణ కటాంగాలో వాడకంలో ఉంటాయి. ఆతరువాత కేంద్రప్రభుత్వ ద్రవ్యమండలి నిర్ణయించే తేదీన నాటికన్నా నే వేరేవి ప్రవేశపెడతారు.

అంతర్జాతీయ మార్కెట్‌లో కటాంగా ఫ్రాంక్ ఇంకా కొంతవరకు పటిష్టంగానే ఉన్నా, ద్రవ్యోల్బణ వల్ల కాంగో, కటాంగా ఫ్రాంకులు రెండూకూడా వాటి విలువను చాలావరకూ కోల్పోయాయని ఆర్థిక పరిశీలకులు భావిస్తున్నారు.

నుక్రుమా సూచన

అక్రా, జనవరి 10: లుమంబా హత్యలోనూ ఆయన సహచరుల హత్యలోనూ ప్రమేయం ఉన్నందుకు శ్రీ షోంబేమీద విచారణ జరిగేవరకూ, కటాంగా నాయకునితో సమితి ఇక మీదట వ్యవహరించరాదని ఘనా అధ్యక్షుడు శ్రీ క్వామే నుక్రుమా నేడు సూచించారు.

శ్రీ షోంబేను గృహ నిర్బంధంలో ఉంచాలన్న నిర్ణయం జరిగిందంటూ వచ్చినవార్తల పట్ల హర్షం వెల్లడిస్తూ డా॥ నుక్రుమా ఈ ప్రకటన చేశారు.

జప్రుల్లాఖాన్ వ్యాఖ్య

నైరోబీ, జనవరి 10: కటాంగాలో సమితి అనుసరిస్తున్న విధానాన్ని ఆఫ్రికా రాజ్యాల ప్రధానంగా నిర్ణయిస్తున్నాయని సమితి నిర్వహణ ప్రతినిధిసభ అధ్యక్షుడు శ్రీ జఫ్రుల్లాఖాన్ నేడు ఇక్కడ చెప్పారు.

"కాంగో సమైక్యతకు కాపాడాలన్న భావం ఆఫ్రికా రాజ్యాలకు ఉన్నట్లుగా కనిపిస్తుంది." అని ఆయన ఇక్కడ పత్రికా విలేఖరులగోష్ఠిలో వివరించారు.

సమితికి కటాంగా సేనాని లొంగుబాటు

కోల్వీజీమీదకు సమితి సైన్యాల పురోగమనం: షోంబేకు అదౌలా హెచ్చరిక

లియొపాల్డ్‌విల్లీ, జనవరి 10:

కటాంగా సైనికదళాల ప్రధానాధికారి కర్నల్ కియంబే సమితి దళాలకు లొంగిపోయారని సమితి ప్రతినిధిఒకరు నేటి సాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

కర్నల్ కియంబేను సాధ్యమైనంత తొందరలో ఎలిజబెత్‌విల్లీకి పంపటం జరుగుతుందని కూడా ఆయన చెప్పారు. ఆయితే శ్రీ కియంబే ఎక్కడ లొంగిపోయారోమాత్రం వెల్లడించలేదు.

సమితిదళాలు ఈ ఉదయం ఎలిజబెత్‌విల్లీకి 50 మైళ్ల అగ్నేయంగా పురోగమిస్తున్నాయనీ, మధ్యాహ్నానికి సంకనియాకు 30 మైళ్లదూరంలోఉన్న మొకంలో చేరుకున్నాయనికూడా ఆయన వివరించారు.

కటాంగా నాయకుడు శ్రీ షోంబే యిచ్ఛేస్థగా ఆ రాష్ట్రంలో పర్యటించవచ్చనీ, సమితిదళాలు ఆయనను గృహనిర్బంధంలో ఉంచినట్లు ఇదివరలో వెలువడిన వార్తలుతప్పనీ న్యూయార్క్‌లో సమితి ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

షోంబే సహకారం

ఎలిజబెత్‌విల్లీ, జనవరి 10: సమితి సైనికదళాలు కటాంగా ప్రధాన స్థావరమైన కోల్వీజీకి చేరుకునేందుకు తూర్పు పడమరలుగా పురోగమిస్తున్నాయనీ, "పోరు విరమింపచెయ్యాలని ఉద్దేశ్యంతో" శ్రీ షోంబే ఆ దళాలకంటే ముందుగా బయలుదేరి వెళ్ళారనీ నేడు తెలియువచ్చింది.

కోల్వీజీకి వెళ్ళేరోడ్డులో ముబుంగ్వీ, దికుత్వే వంతెనలు కూల్చివేయబడ్డాయి. అయితే జోడర్‌విల్లీ గమ్యంకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే ముబుంగ్వీడామ్ వద్దకుభాగం సమితిసేనల వశమైందని లియొపాల్డ్‌విల్లీలోని సమితి ప్రధాన కార్యాలయం తెలియజేసింది.

కోల్వీజీకి తూర్పున జోడర్‌విల్లీరోడ్డులో బువాలుబా వంతెనకూడా కూల్చివేయబడినట్లు వార్తలు అందాయికాని, అది ఇంకా ధ్రువపడలేదు.

సమితితాలూకు భారతీయ, ఇథియోపియా సైనికదళాలు ఈ ఉదయం సంకనియాకు బయలుదేరి వెళ్ళాయనీ, వాటికి భారతీయకమాండర్ జనరల్ ప్రేమ్‌దండ్, ఇథియోపియా కర్నల్‌వార్కూ అధిపత్యం వహిస్తున్నారనీ లియొపాల్డ్‌విల్లీలోని సమితి కార్యాలయం ప్రకటించారు.

సమితిదళాలు కోల్వీజీమీద దాడిజరిపితే విధ్వంసక విధానాన్ని అనుసరిస్తానంటూ శ్రీ షోంబే జెదరించినమీదట, ఆయన గృహనిర్బంధంలో ఉంచవలసిందని సమితి ఉత్తర్వుచేసిందనీ, కాని శ్రీ షోంబే గతరాత్రి సంకనియారోడ్డులో సమితి దళాలకు రాకపోకల స్వేచ్ఛకలిస్తానని వాగ్దానం చేసినందువల్ల ఆ ఉత్తర్వు రద్దుఅయిందనీ అభిజ్ఞవర్గాలవారు తెలుపుతున్నారు.

శ్రీ షోంబేను అసలు గృహనిర్బంధంలో ఉంచనేలేదంటూ లియొపాల్డ్‌విల్లీలోని సమితి ప్రతినిధి శ్రీ జెన్స్ ఒకరీ తెలియజేశారు.

సమితి తాలూకు ట్యునీసియా సైనికదళాలు నిన్న తమ భవనంవద్ద కావలా ఉండగా శ్రీ షోంబే భవనంవిడిచి వెళ్ళేందుకు ప్రయత్నించారనీ, కాని అందుకు అనుమతి నిరాకరింపబడిందని ఎలిజబెత్‌విల్లీ వర్గాలద్వారా తెలిసింది.

మొకంలో, సంకనియా రోడ్డులో సమితి దళాలకు రాకపోకల స్వేచ్ఛ కల్పించడానికి తామే ఆ దళాలవెంట వెడతామంటూ శ్రీ షోంబే చేసిన వాగ్దానాన్ని బ్రిటిష్ కాన్సల్ శ్రీ జెక్ డడ్‌సన్‌ద్వారా సమితి అధికారులకు అందజేశారు.

షోంబేకు అదౌలా హెచ్చరిక

కోల్వీజీ ప్రాంతంలోని పరిశ్రమలను నిర్వంసం చేయడానికి ప్రయత్నిస్తే, కఠినమైన చర్యలు తీసుకోగలమని కాంగో ప్రధానమంత్రి శ్రీ సిరిల్ అదౌలా గతరాత్రి కటాంగా నాయకుడు శ్రీ షోంబేకు హెచ్చరిక చేశారు.

శ్రీ షోంబే కేవలం వ్యక్తిగత కారణాలను పురస్కరించుకుని విధ్వంసక విధానానికి పూనుకున్నారని ప్రధానమంత్రి తమ రేడియో ప్రసంగంలో ఆరోపించారు.

శ్రీ షోంబే "ఉన్మాదంతో బాధ్యతారహితంగా ఆమోదిస్తున్న విధానం" నుంచి దేశసంపదను కాపాడవలసిన "పవిత్రమైన బాధ్యత" లియొపాల్డ్‌విల్లీ ప్రభుత్వంమీద ఉన్నదని కూడా శ్రీ అదౌలా చెప్పారు.

బంచ్ ఆశాభావం

న్యూయార్క్, జనవరి 10: కాంగోలో కటాంగా విలీనీకరణ ఏనాటికైనా జరిగితీరుతుందనటంలో తమకేవాడు సందేహం కలుగలేదని నిన్నరాత్రి కటాంగానుంచి తిరిగివచ్చిన సమితి ప్రత్యేక రాజకీయవ్యవహారాల ఉప కార్యదర్శి డా॥ రాల్ఫ్ బంచ్ చెప్పారు.

"బల్వప్రయోగంతో నిమిత్తం లేకుండానే సమితిదళాలు కాంగోలో రాకపోకల స్వేచ్ఛను సాధించుకుంటాయి. కాని జోడర్‌విల్లీలో పరిస్థితి

బాధ్యతారహితమైన ప్రసంగం. శత్రువుకు రహస్యాయుధం

తప్పనిసరి పరిస్థితులు ఏర్పడితే మటుకు సమితి అవసరమైన చర్యలు తీసుకుంటుంది." అని డా॥ బంచ్ జడిల్‌విల్లీ విమానాశ్రయంలో విలేఖరులకు తెలియజేశారు.

శ్రీ షోంబే సహకరించినా, సహకరించకపోయినా కాంగోలో కటాంగా విలీనీకరణ జరిగితీరుతుందని తాము విశ్వసిస్తున్నట్లు చెప్పాను.

"కాంగ్రెజల సంకల్పాన్ని, యావత్ ప్రపంచప్రజల సంకల్పాన్ని ఒక వ్యక్తి అడ్డుకోగలడని నేను అనుకోను. కటాంగా వేరుబాటుదారులను ప్రపంచంలో ఒక ప్రభుత్వం కూడా నమర్థించబోతులేదు". అని ఆయన వివరించారు.

సమితికి షోంబే హామీ

తక్షణ విధ్వంసకవిధానాన్ని విరమింపుకున్నానని, సమితితో సంపూర్ణంగా సహకరించగలనని శ్రీ షోంబే హామీ ఇచ్చినట్లు సమితి ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ తెలియజేశారు.

శ్రీ షోంబేలో కలిగిన హృదయ పరివర్తనాన్ని పురస్కరించుకుని సమితి దళాలు ఈ మధ్యాహ్నానికి శాంతియుతంగా సంకనియాకు చేరవచ్చునని ఆయన చెప్పారు.

ఆయితే శ్రీ షోంబేకి ప్రధాన సైనిక కేంద్రంగా ఉన్న కోల్వెజీకి సమితి దళాలు ఎప్పటికి చేరుకుంటామో మాత్రం తెలియదు.

కాంగోలో కటాంగా విలీనీకరణ విషయమై శ్రీ షోంబే సమితి అధికారులతోనూ, కాంగో కేంద్రప్రభుత్వం అధికారులతోనూ వచ్చే వారాంతంలో సమాలోచనలు జరుపవచ్చునని దౌత్యప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

కొందరు దౌత్యప్రతినిధులు ఈ పరిస్థితి జాగ్రత్తగా అంచనా వేస్తున్నప్పటికీ, కటాంగా నాయకుడు ఇప్పుడు సమితితో సహకరిస్తున్నందువల్ల, ఆ చర్యలు సఫలం కావచ్చునన్న భావం ఇక్కడ గోచరిస్తోంది.

కటాంగా ఫ్రాంకులు: కసవూబూ ప్రకటన

లియొపాల్డ్‌విల్లీ, జనవరి 10 : కటాంగా ఫ్రాంకులను ఇకమీదట ఫ్రాంకులు అనేఅనవలసి ఉంటుందని ప్రకటిస్తూ, కాంగో అధ్యక్షుడు శ్రీ జోసెఫ్ కసవూబూ ఈ వేళ ఒక ఆర్డినెన్స్ జారీచేశారు.

కటాంగా ఫ్రాంకులు నస్తుతానికి దక్షిణ కటాంగాలో వాడకంలో ఉంటాయి. ఆతరువాత కేంద్రప్రభుత్వ ద్రవ్యమండలి నిర్ణయించే తేదీన నాటికన్నా నే వేరేవి ప్రవేశపెడతారు.

అంతర్జాతీయ మార్కెట్‌లో కటాంగా ఫ్రాంక్ ఇంకా కొంతవరకు పటిష్టంగానే ఉన్నా, ద్రవ్యోల్బణ వల్ల కాంగో, కటాంగా ఫ్రాంకులు రెండూకూడా వాటి విలువను చాలావరకూ కోల్పోయాయని ఆర్థిక పరిశీలకులు భావిస్తున్నారు.

నుక్రుమా సూచన

అక్రా, జనవరి 10: లుమంబా హత్యలోనూ ఆయన సహచరుల హత్యలోనూ ప్రమేయం ఉన్నందుకు శ్రీ షోంబేమీద విచారణ జరిగేవరకూ, కటాంగా నాయకునితో సమితి ఇక మీదట వ్యవహరించరాదని ఘనా అధ్యక్షుడు శ్రీ క్వామే నుక్రుమా నేడు సూచించారు.

శ్రీ షోంబేను గృహ నిర్బంధంలో ఉంచాలన్న నిర్ణయం జరిగిందంటూ వచ్చినవార్తల పట్ల హర్షం వెల్లడిస్తూ డా॥ నుక్రుమా ఈ ప్రకటన చేశారు.

జప్రుల్లాఖాన్ వ్యాఖ్య

నైరోబీ, జనవరి 10: కటాంగాలో సమితి అనుసరిస్తున్న విధానాన్ని ఆఫ్రికా రాజ్యాల ప్రధానంగా నిర్ణయిస్తున్నాయని సమితి నిర్వహణ ప్రతినిధిసభ అధ్యక్షుడు శ్రీ జఫ్రుల్లాఖాన్ నేడు ఇక్కడ చెప్పారు.

"కాంగో సమైక్యతకు కాపాడాలన్న భావం ఆఫ్రికా రాజ్యాలకు ఉన్నట్లుగా కనిపిస్తుంది." అని ఆయన ఇక్కడ పత్రికా విలేఖరులగోష్ఠిలో వివరించారు.

న్యూఢిల్లీకి జనరల్ స్టీవెన్ ఇర్విన్ రాక

బ్రిటిష్ పౌరరక్షణ నిపుణుడు

లండన్, జనవరి 10: పౌరరక్షణ విషయాలపై సలహాల నివ్వటానికి నేడు బ్రిటిష్ ప్రభుత్వ పౌరరక్షణ వ్యవహారాల నిపుణుడు, మేజరుజనరల్ స్టీవెన్ ఇర్విన్ న్యూఢిల్లీ వెళ్ళారు.

భారతప్రభుత్వ ఆహ్వానంపై వారు న్యూఢిల్లీ వెళ్ళారని భారత్‌లో 2 లేక 3 వారాలు ఉంటారని కామన్వెల్తు సంబంధాల కార్యాలయ ప్రతినిధి ఒకరు వెల్లడిచేశారు.

శ్రీ ఇర్విన్ భారత్‌లో సుమారు 20 ఏళ్ళు పని చేసియున్నారు.

వారు న్యూఢిల్లీ బహుశా ఇతర పెద్ద పట్టణాల్లో చర్చలు జరిపి పౌర రక్షణావసరాలను స్వయంగా పరిశీలిస్తారని, రెండు ప్రభుత్వాలకు వివేదికను తయారుచేస్తారని భావిస్తున్నారు.

వారి వివేదిక ఆధారంగా భారత్‌కు బ్రిటిష్ పౌర రక్షణాధికారుల బృందమొకటి రావచ్చునని ఊహిస్తున్నారు. కాని భారత్ ఆ విధంగా కోరితేనే అటువంటి విషయమేదీ పరిశీలనలో లేదని ఇవటి ప్రభుత్వ ప్రతినిధులు తెల్పుకున్నారు.

నౌకర్లను ఇంటిపనులకువాడే ఉద్యోగులపై తీవ్రచర్య

ఆంధ్రప్రభుత్వం హెచ్చరిక: 4 వ తరగతి ఉద్యోగుల ఫిర్యాదులనుబట్టి ఉత్తర్వు

హైదరాబాద్, జనవరి 11

ఆఫీసు జమానాలను ఇంటిపనులకు ఉపయోగించుకుంటున్న ప్రభుత్వోద్యోగులపై క్రమశిక్షణ చర్యలు అవలంబించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది.

ఆ జమానులను అట్లా ఉపయోగించుకునే వారిపై చర్యలు గైకొనబడగలవని రాష్ట్రప్రభుత్వం తన క్రింది ఉద్యోగులందరిని హెచ్చరించినట్లుగూడా తెలియవస్తున్నది.

ఇప్పటి 15 రోజులక్రితం రాష్ట్రప్రభుత్వము ఇట్టి ఉత్తర్వును ఒక దానిని జారీ చేసిందట.

తాము పనిచేస్తున్న కార్యాలయాలలో పెద్దఉద్యోగులు తమ్ము ఇంటిపనులకుగూడా ఉపయోగించుకుంటున్నారని, అంటు తోడం ఖర్చులు ఉంకెడం, నీళ్ళుమోయ్యడం మొదలైన పనులుగూడా ఆ ఉద్యోగులు తమచేత చేయించుకుంటున్నారని 4 వ తరగతి ఉద్యోగులు ప్రభుత్వానికి చెప్పుకున్నారని అందుమీదట ప్రభుత్వం ఈ ఉత్తర్వు జారీచేసిందని తెలియవస్తున్నది.

4 వ తరగతి ఉద్యోగులు ప్రభుత్వానికితాము పనిచేస్తున్న పెద్ద ఉద్యోగులు తమ్ముర్మాత్రి వేళల ఇంటి కాపలాదార్లక్రింద వాడుకుంటున్నందర్భాలు గూడా వున్నట్లు చెప్పుకున్నారట.

ప్రభుత్వం తన ఉత్తర్వులో ఈ ఫిర్యాదులను పేర్కొని పై ఉత్తర్వును జారీచేసినట్లు తెలియవస్తున్నది. —సాఫన్.

నేషనల్ యూత్‌ఫ్రంట్ అధ్యక్షుడు

హైదరాబాద్, జనవరి 9: ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యం. అర్జునరావు నేషనల్ యూత్ ఫ్రంట్ అధ్యక్షులుగా ఎన్నికైనారు.

చైనా దురాక్రమణ ప్రమాదాన్ని ఏదుర్కొనుటకు గ్రామీణ యువజనులను సంఘటితపరచుటకు ఈ సంఘటన ఏర్పడింది.

శ్రీ బెండి కూర్మన్న మృతి

శ్రీకాకుళం జిల్లాపరిషత్తు అధ్యక్షుడు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 11 : శ్రీకాకుళం జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ బెండి కూర్మన్న (ఎం. ఎల్. సి.) నేటి ఉదయం 6 గంటలకు కింగ్‌జార్జి ఆస్పత్రిలో మరణించారు. వారి భార్య శ్రీమతి బెండి లక్ష్మీనారాయణమ్మ (ఎం. ఎల్. ఎ.) వారిప్రక్కనే వున్నారు. కలెక్టరు శ్రీ పి. వి. రత్నము, శ్రీ రాజా సాగి సీతారామరాజు (చేర్మన్), శ్రీ కె. శ్రీరామమూర్తి (ఎం. ఎల్. ఎ.) గార్లు ఆస్పత్రికి వెళ్లి, శ్రీ కూర్మన్న భౌతిక కాయాన్ని శ్రీకాకుళం తీసుకపోయేందుకు ఏర్పాట్లు చేశారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జనవరి 11 : ఈ క్రింది వారు రాజభవన్‌లో గవర్నరును కలుసుకున్నారు. శ్రీ డి. మధుసూదనరావు, ఆదిలాబాద్ సర్వార్థ సాధకశాల విద్యార్థులు 30 మంది, శ్రీ శ్రీ ఎస్. రేంద్రభిర్, శ్రీ బి. నిరాల్‌రావు, తినిమ్మాబోర్డు కార్యదర్శి శ్రీ బి. వారాయణచెట్టి.

సాయంత్రం కేంద్ర విద్యుదీజ పునర్నిర్మాణ సంఘం అధ్యక్షుడు ఏ. కె. చాందా రాజభవన్‌లో దిగారు.

పి. ఎస్. పి. నాపలిస్టు పార్టీల విలీనం సమస్య

ఢిల్లీలో ఉభయ పక్షాల చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 10: ప్రజాసోషలిస్టు పార్టీ, సోషలిస్టుపార్టీలను ఒకే పక్షంగా విలీనంచేసే అవకాశం పరిశీలించటానికి నేడిచట రెండుపక్షాల నాయకులు రెండుగంటలపైగా సమావేశమయ్యారు.

సోషలి

విలాస విమాన ప్రయాణములు
మద్రాసు ఫ్లయింగ్ క్లబ్
మీనంబాకం ఏర్‌పోర్టునందు ప్రతిదినము చేయవచ్చును.
ఒకదఫా ముగ్గురు వెళ్ళవచ్చును
రేట్లు ఒక్కొక్కరికి రు. 15/-&రు.10/-
ఫోన్ నెంబరు : 80709.
వేళలు: ఉ.7నుండి10; సా. 4నుండి6 వరకు ఆదివారములందు & శలవుదినములందు ఉ. 7 నుండి మ. 12 గంటలు వరకు

హైదరాబాద్, రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు,చిత్తూరు,వేలూరు,బెంగుళూరు, మద్రాసు, నిలువు నమునరించి రాక!
మీ జబ్బులకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ వైద్య వాచస్పతితో సంప్రదించండి.



1. హైదరాబాదు : (ప్రతినెల 11వ తేదీ (ఉ.10 నుండి సా. 4 వరకు) తాజమహల్ హోటల్, కింగ్‌కోఠీ రోడ్, ఫోన్: 3340.
2. రాజమండ్రి : (ప్రతినెల 12 వ తేదీ (ఉ.11 నుండి సా.3-00వరకు) శాంతినివాస్. ఫోన్ 22—వి.
3. విజయవాడ : ప్రతినెల 13 వతేదీ (ఉ. 7—30 నుండి మ. 12—30. సా. 4 నుండి 7—00 గం.ల వరకు) వెల్‌కం హోటల్, నువతి బిల్డింగ్స్, గాంధినగర్, ఫోన్:286
4. నెల్లూరు: (ప్రతినెల 14 వ తేదీ ఉ. 7—30నుండి మ. 3—00గం) హోటల్ అజంతా, ట్రంక్‌రోడ్, ఫోన్: 100.
5. చిత్తూరు : (ప్రతినెల 15 వ తేదీ ఉ. 7-30 నుండి 12—30వరకు) ఓరియంటల్ లాడ్జి, బోర్డింగ్ & లాడ్జింగ్, బస్సు స్టాండు ఎదురుగా.
6. వేలూరు: (ప్రతినెల 15 వ తేదీ సా. 1—00నుండి సా. 5—00 వరకు అజిజ్ మేన్‌షన్స్, చున్నాంబుకారవీధి, ఫోన్: 123.
7. బెంగుళూరు: (ప్రతినెల 16 వ తేదీ (ఉ. 7—30 నుండి 12—30. సా. 4 నుండి7—00వరకు 27తేదీ(ఉ. 8—30 నుండి సా. 6 మద్రాసు ఉడ్‌లాండ్స్ హోటల్ నెం. 5, సంపంగిటాంక్‌రోడ్, ఫోన్: 2161.
8. మద్రాసు : (ప్రతినెల 28 వ తేదీ (ఉ. 7-30 సా. 4—00 వరకు)ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డు ఎలియట్స్‌రోడ్, మైలాపూరు, ఫోన్: 86461.
వేళలు తప్పకుండుటకు వీరు విమానంలో వెళ్ళుదురు. క్రింది వ్యాధులకు వీరి విలువైన వైద్య సలహా పొందుటకు పై వేళలను గమనింపుడు. మూలశంఖ, గుండెజబ్బు, మతిభ్రమ, అజీర్ణవ్యాధులు. శ్వేతకుష్ఠు, నరములబలహీనత, బోదకాలు, భగందరం, ఉబ్బసం, మూర్ఛ, అతిమూత్రం, వాతరోగము, రక్తదోషాలు మరియు ఇతర ప్రమాదకరమైన వ్యాధుల కన్నింటికి మాదండి.
Navratna Kalpa Pharmacy, Jullundur City, India.

క్రీడారంగం

మైసూర్ పై ఆంధ్ర, కేరళ పై హైదరాబాద్ విజయం

భావనారాయణ. సదాశివరెడ్డి ప్రతిభ

తుంగభద్ర ఆనకట్టప్రాంతం, జనవరి10: నేటి ఉదయమిక్కడ ఎనిమిదవ జాతీయ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో భావనారాయణ, సదాశివరెడ్డి ప్రతిభ ఫలితంలో ఆంధ్ర మైసూర్‌ను 29—4, 29—1యు పాయింట్లతో ఓడించింది. పిచ్చయ్య, వజీద్ పాషాలు లేకపోయినా హైదరాబాద్ కేరళపై 29-21, 29—14 పాయింట్లతో విజయమొందింది.

బాలుర పోటీలలో నిరుటి విజేతలు ఆంధ్ర మద్రాసుపై 29—11, 29—7 పాయింట్లతో గెలుపొందగా, హైదరాబాద్ కేరళను 17—29, 29-19, 29—16 పాయింట్లతో ఓడించాయి. ఇంకొకపోటీలో మైసూర్ రాజస్థాన్‌ను 29—11, 29—3 పాయింట్లతో ఓడించింది.

నేడే సీనియర్‌లకు జరిగిన రెండవ రౌండ్ మ్యాచీలలో మరికొన్నిటి ఫలితాలివి :

(మొదట పేర్కొన్న టీము గెలుపొందినట్లు.)

రైల్వేస్: బెంగాల్ 29—15, 29—17.
మద్రాసు: రాజస్థాన్ 29—1, 29-10.

నగం ఖరీదు కంటే తక్కువ
15 రోజులే! పాకెట్ రేడియో!
POCKET RADIO
WAS Rs.70. NOW only Rs.29
మీ రెప్పుడు పనని వింతవార్త. జపాన్ కనిపెట్టిన సరికొత్త పాకెట్ రేడియో. బ్యాటరీ/కరెంటు లేకుండా నిజంగా పనిచేస్తుంది. స్థానికంగా (ప్రపంచములోని ప్రతియొక్క రేడియో స్టేషన్ వార్తా/సంగీత ప్రసారాన్నయినా తప్పక యెప్పుడైనా యెక్కడున్నా అందుకొంటుంది. ఇది జపాన్‌లో తయారైన క్విర్కిస్టల్ రిసీవర్. ధర రు. 29/-మాత్రమే. పోస్టేజి రు. 2/- వూర్తిగా బిగించి, జీవితాంతంవరకు పనిచేసేట్లు తయారుగా వంపబడును. ఆలస్యం చేయవద్దు. చాలామంది కోరుతున్నారు. మీ ఆర్డరు నేడే పంపి వెంటనే పొందండి.
Headquarter&General Supplies Co., (A)2194-Kalyan Pura, Delhi-6.

టెండరు ప్రకటన

పత్తికొండ పంచాయితీ, కర్నూలు జిల్లా

పత్తికొండ పంచాయతి బస్సుస్టాండునందు వక హోటల్‌బిల్డింగు కట్టుటకొరకై రిజిస్టర్ కంట్రాక్టర్లవద్దనుండి 17—1—1963 వ తేది గురువారము సా. 3 గంటలవరకు సీలు వేసిన టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచేగాని లేదా వారి అనుమతిపొందిన వారిచేగాని తీసుకొనబడును. టెండర్లు అదేరోజున 3—30 గంటలకు టెండరుదార్ల సమక్షమున పంచాయితీ ఆఫీసునందు తెరువబడును. టెండరువనికి సంబంధించిన షరతులు యితర విషయములు ఆఫీసుపనిచేయుకాలంలో తెలుసుకొనవచ్చును.

ఎస్టిమేటు మొత్తము	రు. 14,800
ధరావత్తు మొత్తము	రు. 740
పంచాయితీ ఆఫీసు, పత్తికొండ	ఎన్. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టెండరు ప్రకటన

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు మొత్తం సుమారుగా	బయానా అమ్మకంపన్నుతో పనివూర్తి ధరావు డిపాజిటు	నవీన టెండరు డాక్యుమెంటు ఖరీదు	చేయవలసిన గడువు
		రూ.	రూ.	రూ.	న.నెలలు
1.	విజయవాడలో పాలపాడి ఫ్యాక్టరీవద్ద ఎడ్మినిస్ట్రేటివ్ భవనాల నిర్మాణం	4,33,200	10,830	20—40	12 నెలలు

2: పైన పేర్కొన్న పనికొరకు హైదరాబాదు, రెడ్‌హిల్స్‌లోని ఇంటెగ్రేటెడ్ మిల్క్‌ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తమ కార్యాలయంలో 1963 ఫిబ్రవరి 2-వ తేదీ సా. 3 గంటలవరకు వ. వ. శాఖ లాలూకు రిజిస్టరైన కంట్రాక్టర్లనుంచి, ప్రసిద్ధ సంస్థల నుంచీ సీలువేసిన టెండర్లను స్వీకరిస్తారు. టెండర్లను అదేరోజు సా. 4గంటలకు టెండరుదార్లు లేక వారి ఏజెంట్లసమక్షంలో తెరుస్తారు.

3. టెండర్లు వంపదలుచుకున్నవారికి, దరఖాస్తుచేస్తూ పైన పెట్టు ఒక్కంటికి గాను అమ్మకంపన్నులోనూ పేర్కొనబడిన ఫీజును చలానురూపంలో చెలి ంచినట్లయితే ఈ పనికి సంబంధించిన షెడ్యూలు స్పెసిఫికేషన్లు, ప్లానులు మొదలైనవి సరఫరా చేయబడతాయి. ఈ డబ్బు ఎట్టిపరిస్థితిలోనూ వాపసు ఇవ్వబడదు.

* * టెండరుఫారం ఖరీదును టెండరరు, బ్యాంకులో దిగువ పద్దుకు చెల్లించాలి :
"చెల్లింపులు III ఇతర చెల్లింపులు-వ. వ. శాఖచే నర్దుబాటుకాదగిన పద్దులు—హైదరాబాదులోని ఇంటెగ్రేటెడ్ మిల్క్‌ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుపేర ఈ పనికి సంబంధించిన టెండరు ఫారముల ఖరీదు చెల్లింపు."

4. పైన తెలిపిన టెండరు పత్రాలకొరకు పెట్టుకునే దరఖాస్తులు యీ కార్యాలయానికి 21—1—63 తేదీలోగా చేరాలి. ఆతరువాత అందే దరఖాస్తులు సాధారణంగా పరిశీలించబడవు. 22—1—63 తేదీనుంచి 28—1—63 తేదీవరకు ఆఫీసులు పనిచేసే ఏరోజైనా యీ కార్యాలయంలో టెండరు పత్రాలు సరఫరా చేయబడతాయి.

5. ఈ శాఖ సరఫరాచేసిన నిర్ణీతఫారములలో మాత్రమే టెండర్లను దాఖలుచేయాలి. వాటిని సీలువేసిన కవరులోవుంచి పైన "టెండరు" అని స్పష్టంగా వ్రాయాలి.

6. పైన తెలిపిన బయానా మొత్తాన్ని దిగువ పేర్కొన్నపద్దుకు ట్రెజరీలో డిపాజిటు చేయాలి. ఆవిధంగా పొందిన చలాను అసలుప్రతిని టెండరులో జతపరచాలి.

మేజర్‌హెడ్ : డిపాజిట్లు, అడ్వాన్సులు పార్ట్—II వడ్డీలేని అడ్వాన్సులు.

మైనర్‌హెడ్ : డిపార్టుమెంటల్, జుడిషియల్ డిపాజిట్లు, సివిల్ డిపాజిట్లు, రెవిన్యూ డిపాజిట్లపద్దుకు ఇతర డిపాజిట్లు, హైదరాబాదు రెడ్‌హిల్స్‌లోని ఇంటెగ్రేటెడ్ మిల్క్‌ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుపేర పైనతెలిపిన పనికై బయానా ధనం డిపాజిటు.

7. పైనపేర్కొన్న 5, 6 క్లాజులకు అనుగుణంగాలేని టెండర్లు త్రోసివుచ్చబడతాయి.

8. ఎం. డి. ఎస్. ఎస్. నమునరించి కంట్రాక్టుపని జరుగుతుంది.

9. టెండరుచేయడానికి పూర్వం టెండరరు స్థలాన్ని స్వయంగావెళ్ళి చూడాలి.

10. ఏదైనా టెండరునుకానీ లేదా అన్ని టెండర్లనుకానీ ఎట్టికారణం చూపకుండనే త్రోసివుచ్చే హక్కు హైదరాబాదు రెడ్‌హిల్స్‌లోని ఇంటెగ్రేటెడ్ మిల్క్‌ప్రాజెక్టు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు వుంటుంది.

11. ఒకవేళ టెండర్లను స్వీకరించే తేదీన అసాధారణసెలవు వచ్చినట్లయితే టెండర్లు మర్నాడు సా. 3 గంటలవరకు స్వీకరింపబడి అదేరోజు సా. 4 గంటలకు తెరవబడతాయి.

12. టెండరరు ఆదాయపున్ను క్లియరెన్సు సర్టిఫికేటును టెండరుతోపాటు జతపరచాలి.

13. ఆమోదింపబడిన టెండరరు, అతనికి లిఖితపూర్వకంగా తెలియపరిచిన తేదీన ఈ డిపాజిట్ కార్యాలయానికి హాజరుకావాలి. ఆ ప్రకారం హాజరుకానినట్లయితే కంట్రాక్టుకు సంబంధించిన డిపాజిటు మొత్తాన్ని జప్తుచేసుకోవడం జరుగుతుంది.

హైదరాబాదు, 2—1—63 } (సం) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇంటెగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు, హైదరాబాదు.

బొంబాయి ఆంధ్ర మహాసభ

నూతన భవనానికి మంత్రి గోపాలరెడ్డి ప్రారంభోత్సవం

బొంబాయి, డిసెంబరు 27 :బొంబాయి మహాసభవారు నిర్మించిన నూతన భవనానికి కేంద్ర రేడియో, సమాచార శాఖల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గతవారం ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ వి. ఎస్. మూర్తి సభికులకు శ్రీ గోపాలరెడ్డిని పరిచయం చేశారు. బొంబాయి మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ శ్రీ సోమంచి యజ్ఞన్న శాస్త్రి ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగమను చిన్న వ్యాసం చదివారు.

గత మాసంలో జరిగిన ఆటలు, కథలు, నాటిక పోటీల్లో గెలుపొందినవారికి శ్రీ గోపాలరెడ్డి బహుమతులు పంచిపెట్టారు.

సూతన కార్యవర్గ సభ్యులు

బొంబాయి ఆంధ్ర మహాసభ 28 వ సర్వసభ్య సమావేశంలో 1962—63 సంవత్సరానికి ఈ క్రింది కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నది. అధ్యక్షుడు—శ్రీ వేదుల నరసింహమూర్తి, ఉపాధ్యక్షుడు—శ్రీ దేశరాజు లక్ష్మణరావు, కార్యదర్శులు—శ్రీయుతులు వాయువేగుల అప్పారావు, డి. కృష్ణారెడ్డి, ఎ. భాస్కరరావు, కోశాధికారి—శ్రీ డి. శివరావు. కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా శ్రీయుతులు ఆర్. నిజమూరి, పి. ఎస్. ఎస్. మూర్తి, వి. కూచిమంచి, ఇ. వి. రఘునాథరావు, జి. కృష్ణమూర్తి, (గంధి వీర రాఘవులు, ఎస్. రామమోహనరావు ఎన్నికైనారు. సమావేశంలో శ్రీసోమంచి యజ్ఞన్న శాస్త్రి ఉపన్యసించారు.

ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీవారు నడుపుచున్న హైస్కూలు సహాయార్థం బొంబాయి ఆంధ్రమహాసభవారు, సొసైటీవారు కలిసి డిశంబరు 22 వ తేదీన సభావరణలో శ్రీ బాలమురళీకృష్ణ సంగీత కచేరీని జరిపించారు. శ్రీ టి. జి. రాగోపాలకృష్ణన్ (మృదంగం), శ్రీ ఎం. ఎస్. గోపాలకృష్ణన్ (ఘటం) వారికి వక్క వాయిద్యాలు వాయించారు.

శ్రీ బాలమురళీకృష్ణను శ్రీ సోమంచి యజ్ఞన్నశాస్త్రి పరిచయంచేశారు.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం స్వర్ణోత్సవాలు

విజయవాడ, జనవరి 1 :ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్య నిర్వహణ సమితి వారు 1962 డిశంబరు ఆఖరు వారంలో హైదరాబాదులో శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షతన సమావేశమై సంఘ స్వర్ణోత్సవపు పేర్పాట్లను గురించి కొన్ని నిర్ణయాలు చేసుకున్నారు.

1963 ఏప్రిల్ నుండి 1964 ఏప్రిల్ వరకు ఈ ఉత్సవాలను విజయవాడ, తిరుపతి, హైదరాబాదు, వివిధ జిల్లాలలోనూ జరపాలని నిశ్చయించారు. స్వర్ణోత్సవ సంచికను వెలువరించే విషయంలో శ్రీయుతులు మహాదేవన్, శ్రీవాత్సవ, విద్వాన్ విశ్వం కొడారి ఆంజనేయులు, గుర్రం మల్లయ్య బిదురు వెంకటశేషయ్య, ఈదర వెంకట్రామయ్య, కొండవల్లి శేషగిరిరావు, కలిదిండి నరసింహరాజు, హరి ఆదిశేషులు ప్రభృతులతో సంప్రతించటానికి నిశ్చయించారు.

ప్రస్తుతం కార్యనిర్వహణ సమితిలో గల ఖాళీలలో శ్రీ మహ్మద్ అబ్దుల్‌పైని ఒక సభ్యునిగా నియమించారు.

శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యకు సన్మానం

హైదరాబాద్, డిశంబరు 31 : హైదరాబాద్ జిల్లా ప్రచారక సుండలివారు హైదరాబాదులో శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను సభ జరిపి శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యను సన్మానించారు. వారికి రు. 116.00 బహూకరించారు. శ్రీ రాజగోపాల కృష్ణయ్య ఆ సొమ్మును రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు. మంత్రి డా. ఎం. చన్నారెడ్డి ద్వారా ఈ సొమ్ము రక్షణ నిధికి పంపించారు.

శ్రీయుతులు బలరామరెడి, అడుసుమిల్లి కృష్ణమూర్తి, చీవాకుల నరసింహమూర్తి తదితరులు శ్రీ రాజగోపాలకృష్ణయ్య హిందీ ప్రచారములను చేసిన కృషిని కొనియాడారు.

తాడికొండ హైస్కూలు నూతన భవన ప్రవేశం

తాడికొండ, జనవరి 1 : నేడు శ్రీ వెల్లంకి వెంకటప్పయ్యార్య ఉన్నత పాఠశాల నూతన భవన ప్రవేశోత్సవం పాఠశాల సంస్థాపకురాలు దానరత్న శ్రీమతి మల్లెల రత్నమచే జరిగింది.

సభకు పంచాయతీసమితి అధ్యక్షుడు పాఠశాల కార్యదర్శి అయిన శ్రీ గోగినేని కనకయ్య అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కొత్తపల్లి వెంకటసుబ్బయ్య ప్రసంగించారు. శ్రీ బి. వి. ప్రసాదరాయశర్మ, శ్రీ యస్. వెంకటస్వామిరాజ పంచరత్నాలు చదివారు.

ఈ పాఠశాలకు సుమారు 1½ లక్షలు విలువచేసే అస్తిని చిన్న శ్రీమతి మల్లెల రత్నమ్మ కుమార్తె శ్రీమతి అడుసుమిల్లి యశోదమ్మ త్యాగ నిరతిని పలువురు ప్రశంసించారు. శ్రీ వంగల శ్రీ రామాపథాని వందన సమర్పణ చేశారు. అనంతరం ఫలాలను పంచిపెట్టారు. (స్వ. వి.)

మడకశిర

మడకశిర విశాల సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నికకు శ్రీ గొల్లపల్లి రామాశాస్త్రులు అధ్యక్షతన సంఘ సర్వసభ్య సమావేశం జరిగినది. డైరెక్టర్లుగా శ్రీయుతులు గొల్లపల్లి రామాశాస్త్రులు, పి. అనంతరాజు, రాచేరువు, ఆర్. సిద్దనగౌడు, ఆ. చన్నరాయప్ప, జి. సరసింహమూర్తి, పెద్ద చన్నారెడి, పి. ఆర్. కృష్ణగార్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

రాష్ట్రవార్తలు

రోటరీ క్లబ్బుల సాంఘికసేవ

గుంటూరు సభలో మంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రశంస

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జనవరి 5 : కేంద్ర సమాచార మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఇక్కడ జరిగిన రోటరీ సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ "శాంతి దూతలుగా ప్రసిద్ధి చెందిన రోటరీ సభ్యులు" నేటి క్లిష్ట పరిస్థితులలో ఉత్తమ సైనికులనికూడా నిరూపించుకోవాలని కోరారు. చైనా భారత దేశాన్ని మోసం చేసిందని, మన స్నేహభావాన్ని, సుప్రభావ వృక్షాన్ని దుర్వినియోగం చేసిందనేది అందరూ గుర్తించి, నువలక్ష్యంపట్ల విశ్వాసంతో మన వాదనపట్ల నమ్మకంతో ఆత్మ విశ్వాసాన్ని పెంచుకొని, కోల్పోయిన భూభాగాలను తిరిగి రాబట్టడానికి ప్రతిజ్ఞ పూనాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని వివిధ రోటరీ క్లబ్బులు చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు.

ప్రభుత్వ మహిళ కళాశాలలో జరిగిన ఈ రోటరీ సమావేశానికి 300 మంది ప్రతినిధులు, అన్ని క్లబ్బుల సభ్యులు హాజరైనారు. దీని గవర్నరు శ్రీ మద్ది సుదర్శనం సమావేశానికి అధ్యక్షత వహించారు. విశాఖపట్నం సభ్యుని రోటరీ గీతాలాపనతో సభ ప్రారంభమైంది.

ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ పి. మృత్యుంజయరావు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ మద్ది సుదర్శనంగారు అధ్యక్షోపన్యాసంలో రోటరీ లక్ష్యాలను వివరించారు. శ్రీ ఒ. పి. శర్మ (గుంటూరు క్లబ్బు) శ్రీ ఆర్య (విశాఖపట్టణం) గార్లను సహాయకులుగా నియమించినట్టు ప్రకటించారు. సభ కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు సందేశాలను చదివి వినిపించారు. శ్రీ కె. ఎస్. దత్ (విశాఖపట్టం) కార్యకర్తలను సభికులకు పరిచయం చేశారు. ఆస్ట్రేలియా ప్రతినిధి శ్రీ ఎ. డి. జి. స్టూవర్ట్ ప్రత్యేక సందేశాన్ని ఇచ్చారు.

ఆ తరువాత మచిలీపట్టణం క్లబ్బువారు శ్రీ గోపాలరెడ్డిగారికి బహూకరించిన వస్త్రాలను శ్రీమతి స్టూవర్టు వేలం చేయగా రూ. 2456 వచ్చాయి. అందులో ఒక వస్త్రాన్ని రూ. 1116 లకు శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు పాడారు. బొంబాయి వెస్టురోటరీక్లబ్బువారు రూ. 501 ఇచ్చారు. శ్రీ ఉమామహేశ్వరరావు అభినందనాలు చెప్పారు.

అంతకుముందు మంత్రి శ్రీ గోపాలరెడ్డి పట్టణ కాంగ్రెసు సంఘంవారు శ్రీ తుమ్మపూడి త్రిరాములుగారి గృహంలో ఇచ్చిన విందులో పాల్గొన్నారు. సాయంకాలం రోటరీ గవర్నరు శ్రీ సుదర్శనంగారు మెడికల్ కాలేజీ ఆవరణలో రాత్రి ఇచ్చిన విందులో పాల్గొన్నారు. తర్వాత కుమారి కనకదుర్గ నాట్య ప్రదర్శనం జరిగింది.

గుంటూరు కెమెరాక్లబ్బుకు మంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ దాని కృషిని ప్రశంసించారు. దాని అధ్యక్షులు శ్రీ రాధాకృష్ణన్‌నాయర్ మంత్రికి స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం వివేదిక సమర్పించారు. ఎనిమిదేళ్ళకిందట వెలకట్టిన ఈ క్లబ్బులో ప్రస్తుతం 150 మంది సభ్యులు వున్నారు. శ్రీమతి పద్మజనాయర్ బహుమతులు పంచిపెట్టారు. శ్రీ పి. మృత్యుంజయరావు అభివందనాలు చెప్పారు. ఆ తర్వాత క్లబ్బువారి ఫోటోగ్రఫీల ప్రదర్శనానికి మంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

గవర్నర్‌గా శ్రీ ఎం, ఎస్. ధోషి ఎన్నిక

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జనవరి 8: 315 వ జిల్లా అంతర్జాతీయ రోటరీ సమావేశం ముగిసింది. వచ్చేసంవత్సరానికి కిరోటరీ గవర్నర్‌గా బొంబాయి వాస్తవ్యుడు శ్రీ మణిలాల్ ఎస్. ధోషి ఎన్నికయ్యారు.

ప్రభుత్వం చేస్తున్న దేశరక్షణ కృషికి హృదయపూర్వకమైన మద్దతు నిస్తూనే, యీ క్లిష్టపరిస్థితిలో ప్రజల ధైర్యస్థైర్యాలు చెడకుండా పరిరక్షించడానికి, భరువు పెరగకుండా చూడటానికి తమ తమ వలుకు బడిని ఉపయోగించవలసిందిగా రోటేరియన్లందరికీ విజ్ఞప్తిచేస్తూ సమావేశం తీర్మానించింది.

అర్హులైన పేదలకు విద్య, వైద్య, ఆధ్యాత్మిక సౌకర్యాలు కల్పించడం, అంటువ్యాధుల నిర్మూలించడం, సహాయకరిగా వుంటూ పేద ప్రజలకు ఉచితసేవా సౌకర్యాలను సమకూర్చడము తమ ప్రధాన లక్ష్యమని; గవర్నర్‌గా ఎన్నికైన శ్రీ ధోషి చెప్పారు.

అమ్నిరోజులు హాజరయినందుకు గుంటూరు క్లబ్ సభ్యుడు డా॥ సి. హనుమంతరావుకు బహుమతి నొసంగారు.

కోనసీమలో మత్స్యపరిశ్రమ

బృహత్పథకానికి కేంద్రం

అమలాపురం, జనవరి 5 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన, కోనసీమ మత్స్యపరిశ్రమాభివృద్ధి బృహత్పథకానికి కేంద్ర ప్రభుత్వము ఆమోదించినదని కేంద్ర ఉ., మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి వెల్లడించారు

సెంట్రల్ డెల్టా ప్రాంతం పర్యటన సందర్భంగా యీనెల 2 వ తేదీన వాడల్ రేవులో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ, కోనసీమ ప్రజల అవసరాలను తీర్చేందుకు శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని శ్రీ బి. ఎస్. మూర్తి హామీ యిచ్చారు.

కోనసీమ మత్స్యపరిశ్రమాభివృద్ధి నిమిత్తం తరం చేయడానికి కోరిన మొత్తం రు 56 లక్షలు కొంచెము తగ్గించబడవచ్చునని, అయినప్పటికి మత్స్య పారిశ్రామికులు సమైక్యంగా కృషిచేస్తే మరికొంత సహాయం కోరడానికి, తలసరి ఆదాయాన్ని పెంచడానికి అవకాశముంటుందని, తలసరి ఆదాయాన్ని 200 నుండి 500 కు మాత్రమే గాకుండా 1000 వరకు కూడా పెంచే వీలుంటుందని శ్రీ బి. మూర్తి చెప్పారు.

అంతకుముందు కోనసీమ మత్స్య పరిశ్రమను తీవ్రతరముగా అభివృద్ధి పరచడము అత్యావశ్యకమని నొక్కి వక్కాణిస్తూనూ, కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని అర్థిస్తూనూ, శ్రీయుతులు రామలింగరాజు, గంగిసెట్టి వల్లా వెంకటరావు, గణేశ్వరరావు (శాసనసభ్యులు) జి, వి. బాబూరావుగార్లు ఆవన్యసించారు. వాడల్‌లేవు గ్రామస్థుల తరఫున శ్రీ పి. నారాయణమూర్తి, కోనసీమ కేంద్ర మత్స్య పారిశ్రామికసంఘం తరఫున శ్రీ ఎల్. వెంకట్రావుగార్లు మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు. వాడల్‌లేవు బెస్తలు ఏర్పాటుచేసిన యీ బహిరంగసభకు శ్రీ నడింపల్లి రామభద్రరాజు అధ్యక్షత వహించారు.

ఈ పర్యటనలో మంత్రి వెంగిజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రుద్రంరాజు రామలింగరాజు. శాసనసభ్యులు శ్రీయుతులు వల్లా వెంకటరావు, సి. హెచ్. గంగిసెట్టి సయనాల గణేశ్వరరావు, ఆర్. డి. పి. శ్రీ వెంకటేశ్వర రావుగారు ఉన్నారు. ఒక వారోజు తేదీన ముక్తేశ్వరము, అనంతవరం, కిడికుప్పు, పల్లం కుర్రు, కాజేనికొండ, చెయ్యూరు, గోపవరం, చల్లపల్లి, పెమమాల, కొమారగిరి పట్నం గ్రామాలను మంత్రి సందర్శించారు. కందికుప్పంలో భీమనపల్లి అధ్యక్షుడు శ్రీ ఆకసంచిట్టిబాబు కొమారగిరి పట్నంలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నడింపల్లి సుబ్బరాజు మంత్రికి విందు చేశారు.

మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి వెళ్లిన ప్రతిగ్రామంలో ప్రజలు వారికి ఘనస్వాగతమిచ్చారు. దేశరక్షణనిధికి ఉదారంగా విరాళాలివ్వవలసిందిగా అన్నిచోట్ల ప్రజలనుద్బోధిస్తూ మంత్రి ప్రసంగించారు. 2 వ తేదీన వాడల్ రేవు, గోడిలంక, దేవగుప్తం, అమలాపురం సందర్శించి, గన్నవరానికి మంత్రి బయలుదేరి వెళ్లారు.

అమలాపురంలో కాంగ్రెసుకార్యకర్తలు, పట్టణ రక్షణ సంఘ సభ్యుల సమావేశానికి మంత్రి గారు హాజరయి, రక్షణనిధికి ఎక్కువ విరాళాలను సేకరించే మార్గాలను గురించి చర్చించారు. దేశరక్షణ నిధికి విరాళాలివ్వడంలో ధనికులు వెనుకంజ వేయటం వారి శ్రేయస్సుకే భంగకరమని హెచ్చరించారు. శ్రీ గంగిసెట్టి అమ్యతలింగం నాయకత్వాన ఏర్పాటు చేయబడిన 'ప్రచార సంఘం' వారు గ్రామాలలో పర్యటించి ప్రజలకు విషయాన్ని తెలియజెప్పాలని సలహా యిచ్చారు. ఎకరాకు రు 5 ల చొప్పున విరాళమివ్వడానికి గొందిలంక గ్రామస్థులు నిర్ణయించుకోవడమును మంత్రి ప్రశంసించారు.

వాడల్‌లేవు సభలో శ్రీ కిప్పాడి రంగప్రసాదరావు దేశరక్షణ నిధికి రు 116 ల విరాళాన్ని ప్రకటించారు.

పాచిపెంటలో గురజాడ శతజయంతి

పాచిపెంట, జనవరి : పాచిపెంట కవితా సమితివారు శ్రీ ధవళ శ్రీ రామమూర్తి సహకార సౌజన్యాలతో గురజాడ శతజయంతి కృత్యనాల జరిపారు.

గురజాడ చిత్రపటాన్ని మేళతాళాలతో వూరేగించారు. శ్రీ అన్నమరాజా (పాచిపెంట జమీందారు) పతాకావిష్కరణ గావించారు. కవితాసమితి ఉపాధ్యక్షులు డా. ఎన్. పోలీశ్వరరావు స్వాగతం చెప్పారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. భాస్కరరావు సభకు అధ్యక్షత వహించారు. డా. డొంకాడ అప్పల నరసయ్య సభను ప్రారంభించారు. శ్రీమతి బి. చిట్టెమ్మ దైవ ప్రార్థన చేశారు కార్యదర్శి వివేదికను సంయుక్త కార్యదర్శి శ్రీ పి. వి. చలపతిరావు చదివారు. విశాఖ జిల్లా గ్రంథాలయసంఘ కార్యదర్శి శ్రీ జయంతి రామలక్ష్మణమూర్తి ఉపన్యసించారు. సాలూరు విజయ ముద్రాపకులు శ్రీ బేతనపల్లి నారాయణరావు గురజాడ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. సాలూరు యువజన సంఘాధ్యక్షులు శ్రీ మద్దుల రామమోహనరావు మహాకవి గ్రంథాలను ప్రదర్శించారు.

శ్రీయుతులు పి. ఎస్. ప్రకాశరావు, కర్రి పాపయ్య, అందవిల్లి కొండలరావు, కుమారి యు. రమణమూర్తి, పాచిపెంట రాజా కవితా గానం చేశారు.

శ్రీ ధవళ శ్రీరామమూర్తి కవితా సమితి పోషకులుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ కాటూరి స్తుతికి కవితా సమితి సంతాపాన్ని ప్రకటించింది. 'కన్యాశుల్కం', 'పుత్రదిజాయ' ప్రదర్శింపబడినవి. నూజీ శాసన సభ్యులు శ్రీ కూనిశెట్టి వెంకట నారాయణదొర నటీనటులకు బహుమతులు పంచిపెట్టారు. కార్యదర్శి శ్రీ పి. వి. ఎస్. పాత్రో వందన సమర్పణ కావించారు. (స్వ. వి.)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, జనవరి 13

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ (విజయవాడ నుండి రిలే) 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-15 నే

నెహ్రూకు చౌఎన్‌లే శుభాభినందనలు

డా॥ బెనర్జీచే సమర్పణ: భారత్‌తో మంతనాలకు సిరిమావో ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 10 :

చైనాలో భారత రాయబారి కార్యాలయ ప్రతినిధి డా॥ పి. కె. బెనర్జీ నేడు ప్రధానమంత్రిని కలుసుకొని, చైనా ప్రధాని తనద్వారా పంపిన సందేశాన్ని విన్పించారు. ఆ సందేశంలో శుభాభినందనలు తప్ప వేరేఏమీ లేదని భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

ఈలోగా చైనాలో కొలంబో ప్రతిపాదనలపై మంతనాలు ముగించుకువచ్చిన సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో ఢిల్లీలో దిగారు. విమానాశ్రయంలో ఆమెకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, ఇంకా ఇతర కేంద్రమంత్రులు, పెద్ద ఉద్యోగులు స్వాగతం ఇచ్చారు.

ప్రపంచంలో ప్రధానమంత్రి పదవిలోవున్న ప్రథమ మహిళను సందర్శించే ఉద్దేశంతో ఎంతోమంది జనం విమానాశ్రయందగ్గరకు వచ్చారు.

ఆమెకు స్వాగతం ఇవ్వడానికి వచ్చిన కేంద్ర మంత్రులలో దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, అపారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, న్యాయమంత్రి శ్రీ ఏ. కె. సేన్, వాణిజ్యమంత్రి శ్రీ కే. సి. రెడ్డి ప్రభృతులు వున్నారు.

శ్రీమతి సిరిమావో విమానంనుంచి దిగగానే శ్రీ నెహ్రూ ఆమెతో గాఢమైన కరచాలనం చేశారు. ఢిల్లీవేదురు ఆమెమెడలో పూలమాల వేశారు. తరువాత మంత్రులను, ఉద్యోగులను ఆమెకు పరిచయంచేయడం జరిగింది.

ప్రజలకు ఆమె దర్శనం లభించేట్లు చేయడానికి విమానాశ్రయంలో పెద్ద గుడ్డ పందిరి వేయబడింది. శ్రీ నెహ్రూ స్వాగతాలు పూర్తి అయిన తర్వాత అందులోకి ఆమెను తీసుకువచ్చారు. నగరంలోని బహుసంస్థల వారు ఆమెకు అక్కడ పూలమాలలు, గుచ్ఛాలు సమర్పించారు. కానీ జనరద్దీ అధికం అవడం చేత ఈ మర్యాదలన్నీ అనుకున్నంత నిర్విఘ్నంగా జరగలేదు. పత్రికలవారు బాగా అలసిపోవడంవల్ల, వాళ్లు అక్కడ వున్నట్లు ఆమెకు తెలియలేదు. వారితోగూడా ఆమె పెద్దగా ఏమీ మాట్లాడలేదు. ఇప్పుడు తానేమీ చెప్పనని, తర్వాత గోష్ఠి జరపగలమనిమాత్రం అన్నారు.

శ్రీమతి బండారనాయకే భారత్‌లో 5 రోజులపాటు వుంటారు. రేపు రాజఘాట్‌కు వెళ్లి గాంధీ సమాధిపై పుష్పమాల వుంచుతారు. తర్వాత శ్రీ నెహ్రూతో కొలంబో ప్రతిపాదనలపై మంతనాలు సాగిస్తారు.

మధ్యాహ్నం శ్రీమతి బండారనాయకే ఉపరాష్ట్రపతి డా. జాకీర్‌హుస్సేన్‌ను కలుసుకుంటారు. సింహళ రాయబారి కార్యాలయాన్ని మూడటం, భారత్ సింహళ మిత్రబృందం సన్మానాన్ని పొందడంగూడా ఈ కార్యక్రమంలో అంశాలు.

భారత్‌కువస్తూ శ్రీమతిసిరిమావో రంగూనులో 45 నిమిషాలసేపు ఆగారు. ఆ వ్యవధిలో ఆవిడ నెర్మా విప్లవసంఘం సభ్యుడు బ్రిగేడియర్ ఆంగ్‌యీతో మంతనాలు సాగించారు. పత్రికా విలేఖరులతో గోష్ఠి జరపలేదు.

నెహ్రూతో ఘనామంత్రి మంతనాలు

ఇది ఇట్లా వుండగా ఘనామంత్రి శ్రీ కోఫి బశాంతి ఓఫారి-అట్టా ప్రధాని మంత్రి శ్రీ నెహ్రూను ఇవ్వాళ మధ్యాహ్నం కలుసుకొని 15 నిమిషాలపాటు మంతనాలు సాగించారు. ఈ సందర్భంలో శ్రీ బశాంతి తమ అధ్యక్షుడు డా॥ న్క్రుమా భారత ప్రధానికి పంపిన శుభాభినందన సందేశాన్ని అందజేశారు.

ఈ సమావేశంలో ఘనా ఇతర ప్రతినిధులు శ్రీ పుప్లాంపు, శ్రీ ఆర్. ఎం. అక్యాయి, ఘనా రాయబారి, భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్‌గూడా పాల్గొన్నారు.

ఆ తర్వాత శ్రీ బశాంతి భారత న్యాయమంత్రి శ్రీ ఏ. కె. సేన్‌తో మంతనాలు జరిపారు.

నీఫా రంగంలో మేజర్ అవస్థీ మృతి

యుద్ధంలో వీరస్వర్గం

ఇందోర్, జనవరి 10 : రాజపుతానా రెజిమెంటుకు చెందిన మేజర్ బ్రహ్మానంద్ అవస్థీ నీఫారంగంలో వీరస్వర్గాన్ని అందుకున్నట్లు ఇప్పుడు ప్రకటించబడింది.

ఈ నడుమదాకా మేజర్ అవస్థీ మ్యేహ్ కంటోన్‌మెంటులో వుండేవారు. రెండో ప్రపంచ యుద్ధంలో ఈయన మధ్య ప్రాచ్యంలోను, బర్మాలోను జరిగిన యుద్ధాలలో పాల్గొన్నారు. తర్వాత కాశ్మీర్ యుద్ధంలో గూడా పాల్గొన్నారు.

ఆయన వయస్సు 40 సంవత్సరాలు.

1959 "అధీనశ్రేణి"

చైనావాదాన్ని అంగీకరించబోమని భారత్ స్పష్టీకరణ

ముందు దురాక్రమణ ఉపసంహరణ : తర్వాత పంచశీలదృష్ట్యా పరిష్కారమని సూచన

న్యూఢిల్లీ, జనవరి 10

చైనా తనకుతానై 1959 నవంబర్ ఏడవ తేదీ నాటి నిర్ణయించిన అధీనశ్రేణిని భారత్ విధిగా ఆమోదించవలసిన పరిస్థితులలో సంభాషణలకుగాని, ముఖాముఖి సంప్రతింపులకుగాని ఆస్కారంలేదని భారత ప్రభుత్వం చైనా ప్రభుత్వానికి స్పష్టం చేసివేసింది.

జనవరి తొమ్మిదవ తేదీన అందజేసిన మెమొరాండంలో భారతప్రభుత్వం చైనీయులగా తెల్పింది. ప్రకటన నిమిత్తం మెమొరాండంను నేడు విడుదలచేశారు. డిసెంబర్ 29 వ తేదీన చైనాప్రభుత్వం పంపిన మెమొరాండంకు ఇది సమాధానం.

చైనా ఒత్తిడి

భారతప్రభుత్వపు లేఖలోని అతి ముఖ్యాంశాలివి :

"1959 నవంబర్ ఏడవ తేదీ అధీనశ్రేణి గురించి తమ నిర్వచనాన్ని భారత్ ఆమోదించి తీరాలని చైనా మెమొరాండం పట్టుబట్టుతున్నది. చైనా పెట్టుతున్న ముందు షరతు ఇటీవలి దురాక్రమణ ద్వారా సంపాదించిన ప్రాంతాన్ని స్వాధీనపరచేసేందుకు అవకాశమిస్తుంది.

"చైనాధోరణి అలావుండగా భారత్ ఎటువంటి షరతును విధించడంలేదు. విభేదాల శాంతియుత పరిష్కారానికి చర్చలు సాగించే మార్గాలను అన్వేషించడానికి సిద్ధంగా వున్నది కూడా.

భారత్ కోరేదల్లా చర్చలకు ముందు దురాక్రమణ ఉపసంహరించబడాలని. ఇది అంతర్జాతీయంగా ఆమోదించబడిన సూత్రం జగద్రంగా, పంచశీలకు అనుగుణంగా ఇది జరగడం భారత్ అభిమతమై వున్నది.

"చైనా తనంత తానుగా యుద్ధం విరమించినందువల్ల ఒకరకమైన అస్థిరత ఏర్పడిందని చైనా తన మెమొరాండంలో పేర్కొన్నది. అస్థిరత ఏర్పడినా వున్నట్లయితే చైనా ప్రభుత్వపు చర్యల ఫలితమే అది.

"యుద్ధవిరమణను అతిక్రమించింది చైనీస్ దళాలే. గత నవంబర్ 21 వ తేదీనుంచి చైనాసైనికులు అనేకపార్లు భారత గస్తీ సైనికులపై కాల్పులు జరిపివున్నారు.

"చైనా ఆకాశప్రాంతాన్ని భారతవిమానాలు అతిక్రమించినట్లు పెకింగ్ చేసిన ఆరోపణ పూర్తిగా నిరాధారమైనది.

"చైనా యుద్ధవిరమణకు భంగం వాటిల్లకపోవడానికి, యుద్ధవిరమణకు భారత్ అంగీకరించడానికి సంబంధంలేదని డిసెంబర్ 29 వ తేదీ మెమొరాండంలో చైనా ప్రభుత్వం పేర్కొన్నది. ఇందుచేతనే యుద్ధవిరమణ జరిగి కూడా పరిస్థితి అనిశ్చితంగా అస్థిరంగా వున్నది.

చైనా తనంతతానుగా పోరు విరమించిన మీదట, పశ్చిమవిభాగంలోని స్ప్రింగూర్ నరస్సు ప్రాంతంలో పదేపదే భారత సైన్యాలు దురాక్రమణ జరిపినట్లు చైనా ఆరోపించింది. పశ్చిమరంగంలోనే వెనుకకుమరలిపోతున్న చైనీయులను భారతీయులు వెంటాడి తరచు కాల్పులు సాగించారనికూడా ఆరోపించింది.

"భారత్ భద్రతకు తీసుకొంటున్న న్యాయమైన చర్యలకు చైనా తన మెమొరాండంలో తెల్పిన అభ్యంతరాలు భారత్‌కు అందోళన కలిగిస్తున్నవి.

1962 అక్టోబరు 20 వ తేదీనుంచి భారత్‌పై చైనా ఘోరదురాక్రమణలు సాగించేముందు, నవంబర్ 15 వ తేదీన చైనా సైన్యం ముందుకు తోసుకొనివచ్చేముందు పెకింగ్ అభూతకల్పనలుచేసి, భారత్‌పై నింద రోపణచేసి, తాము శాంతి కాంక్షించినట్లు నటించింది.

భారత్ తన పటిమను వృద్ధిచేసుకోడానికి, ప్రమాదభూయిష్టం కాగల సరిహద్దు ప్రాంతాలనుంచి చైనీయులను వంపించివేయడానికి తీసుకొన్న చర్యలు భారత్ భద్రతకు ఉద్దేశించబడినవని వేరే చెప్పనవసరంలేదు. చైనాదళాలు భారతోత్తర దురాక్రమణ తలపెట్టినందుననే ఈ చర్యలు తీసుకొనవలసి వచ్చింది.

భారత్, చైనాలమధ్య విభేదాలు శాంతియుతంగా పరిష్కారం కావాలిఅంటే 1962 సెప్టెంబర్ ఎనిమిదవతేదీన చైనాదురాక్రమణ జరిపినాటికి ముందుస్థితి పునః స్థాపించబడాలని భారతప్రభుత్వం అదినుంచీ వాదిస్తున్నది. ఇది జరిగినమీదట, ఉభయులకు ఆమోదయోగ్యమైన ఏర్పాటు ప్రాతిపదికపై పోరు సరిమించేందుకు భారతప్రభుత్వం తన సమ్మతిని ఈవరకే తెలియపరిచింది. అంతే కాని చైనా నిర్వచిస్తున్న 1959 నవంబర్ ఏడు శ్రేణికి భారత్ అంగీకరించడమనేది కల్ల. వారిప్పుడు చెబుతున్న "(1959 నవంబర్ ఏడు అధీనశ్రేణి" దరిదాపులో అయినా చైనీయులు 1959 లో ఎప్పుడూలేరు!

"ఇది ఇలావుండగా 1962 సెప్టెంబర్ ఎనిమిదవతేదీకి పూర్వం భారతదళాలు వున్న శ్రేణికి, తాము (చైనీయులు) చెబుతున్న 159-9 నవంబర్ పదవతేదీనాటి అధీన శ్రేణికి వ్యత్యాసం వున్నదని చైనామెమొరాండంలోనే విశదపరచబడింది.

"చైనాదళాలు అనేకసార్లు దురాక్రమణ సాగించడాన్ని అరికట్టడం నిమిత్తం భారత ప్రభుత్వం తమ ప్రాంతంలోనే పరిమితంగా రక్షణచర్యలు తీసుకొన్నది. ఒక దేశం తన సరిహద్దులోపలే రక్షణ కేంద్రాలు నెలకొల్పుకొంటే దానికి దురాక్రమణదోషాన్ని (చైనా) అంటగట్టడం చైనా పద్ధతుల్ని తెల్పుతుంది. దురాక్రమణ వాంఛలకు, సామ్రాజ్య తృష్ణకు అడ్డుతగిలినందునే చైనా ఆ స్థితికి దిగింది.

1962 డిసెంబర్ ఒకటవతేదీన చైనా ప్రధానికి భారత ప్రధాని వ్రాసిన లేఖలో శాంతి ఉద్దేశాలు ప్రకటించారు. డిసెంబర్ 29 వ తేదీనాటి చైనా మెమొరాండంలో వాటి ప్రస్తావనగాని, వాటిపై అభిప్రాయాలుకాని లేవు. సరిహద్దు సమస్య శాంతియుత పరిష్కారానికి భారత్ నిర్వహిస్తున్న కృషిపట్ల చైనా నుంచి అనుకూల వైఖరికూడా వ్యక్తం కాలేదు.

భారతప్రభుత్వం, లోగడ అనేక పర్యాయాలు ఖండించిన అబద్ధపు, నిందాపూరక్షమైనఆరోపణలనేచైనా తన మెమొరాండంలో తిరిగి వల్లించింది. ఆ ఆరోపణలు అర్థం, పర్యంలేని; ధోరణి కూడా దూషణ భూయిష్టమై వున్నది.

మాటల యుద్ధం

చైనాచే కొత్త ప్రమాణం ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 10 : 1954 లో చైనా భారతదేశంపై ప్రారంభం చేసిన "మాటల తోడియుద్ధం" ఇంకా విరుపు లేకుండా కొనసాగుతూనేవుంది. దీన్ని చూడగా ప్రపంచ రాజకీయాలలో "వాచాలత్వం" విషయమై చైనా కొత్త రికార్డులను స్థాపిస్తున్నదని వ్యక్తం అవుతోంది.

సరిహద్దు వివాదాన్ని గురించి చైనా-భారత ప్రధానులమధ్య నడిచిన ఈ ఉత్తర ప్రత్యుత్తరాలే 5 లక్షల మాటలను దాటిపోయినాయి. ఇక శ్వేతపత్రాలు మొదలైనవాటిని గూర్చిన ఆరాతీస్తే, అవి 900 దగ్గరదగ్గర పేజీలు చేసిన పేజీలను మించి వున్నాయి. ఇవిగాక 600 అధిక్షేపణ పత్రాలు, సందేశాలు వేరే వున్నాయి.

చైనా ఏమిచేసినా భారీ ఎత్తునేగాక చిన్న ఎత్తున చేయడంలేదు. ఈమధ్య పెకింగ్ పీపుల్సు డెయిలీలో ఒక సంపాదకీయం 20 వేల మాటలతో ప్రకటింపబడింది. 'రెడ్ ఫ్లాగ్' పత్రిక ఈమధ్య 10 వేల మాటలతోడి సంపాదకీయాన్ని ప్రకటించింది.

భారతదేశంలో ఏ పత్రికా 1000 మాటలకుమించి సంపాదకీయాలలో వాడుతున్నదాఖలా కన్పించింది.

ఫిన్లండుకు చోదితాస్త్రాలు

రక్షణసంధిలో మార్పుకు బ్రిటన్ అంగీకారం

లండన్, జనవరి 10 : ఆత్మరక్షణకోసం చోదితాస్త్రాలను సంపాదించుకోడానికి ఒక విధంగా వీలుకల్పిస్తూ, సంధి ఒడంబడికలోని 17 వ నిబంధనను సవరించడానికి బ్రిటన్ సమ్మతించినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఫిన్లిష్ ప్రభుత్వం కోర్కెపైనే ఇలా అనుమతి ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. సంధి ఒడంబడికపై చేవ్రాళ్లు చేసినవారందరి అంగీకారంపై ఈ మార్పు అమలులోకి వచ్చినట్లు కూడా ఆయన తెలియజేశారు.

అణ్వస్త్ర నిరాయుధీకరణ సంఘం

అధ్యక్ష పదవికి రస్సెల్ రాజీనామా

లండన్, జనవరి 10 : బ్రిటిష్ అణ్వస్త్ర నిరాయుధీకరణ సంఘం అధ్యక్షపదవికి లార్డ్ బెర్ట్రాండ్ రస్సెల్ రాజీనామా ఇచ్చారు.

పై సంఘం కార్యదర్శికి ఒక ఉత్తరం వ్రాస్తూ నేను ఇంకా సమూహ సహాయ నిరాకరణంలో విశ్వాసం వున్నవాడినే"నని ఆయన తెలియజేశారు.

ఇప్పుడు తాను నేరేపనిలో నిమగ్నుడై వుండటంవల్ల ఈ రాజీనామా చెయ్యవలసి వచ్చిందని, అదిగూడా ఈ సంఘం ఆశిస్తున్న లక్ష్యానికి సంబంధించిన పనేనివిగూడా లార్డ్ రస్సెల్ ఈ లేఖలో పేర్కొన్నారు.

అయితే అపని ఏమిటోమాత్రం ఆయన ప్రకటించలేదు.

నిరాయుధీకరణ: జనీవా మంతనాలు

ఫిబ్రవరి 12 దాకా వాయిదా

లండన్, జనవరి 10: జనీవాలో జరగవలసివున్న నిరాయుధీకరణపు మంతనాలను ఫిబ్రవరి 12 దాకా వాయిదా వేయడానికి బ్రిటన్ ఆమోదించింది.

పై మంతనాల సమిష్టి అధ్యక్షులైన అమెరికా రష్యాలు ఈ వాయిదాను కోరుతూ వివిధ రాజ్యాలతోను మంతనాలు సాగిస్తున్నాయి.

మిగ్ విమానాల రవాణా

విదేశాంగశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 10: రష్యా నుండి మిగ్‌విమానాలు వస్తున్నాయని, అవి దారిలో వున్నాయని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు ప్రకటించారు.

ఆ విమానాలు ఓడలలో వస్తున్నాయని, త్వరలోనే భారతదేశంలో దిగుతాయనికూడా ఆయన చెప్పారు.

అఖిల భారత కాంగ్రెస్ సంఘం

మార్చి 2, 3 లలో సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 10. చైనాదండయాత్రవల్ల ఏర్పడిన పరిస్థితినిగూర్చి అఖిల భారత కాంగ్రెస్‌సంఘం మార్చి 2, 3 తేదీలలో సమావేశమవుతుంది.

ఈ సందర్భంలో అత్యవసర పరిస్థితి దృష్ట్యా పార్టీవ్యవస్థలో జరగవలసివున్న మార్పులనుగూర్చికూడా చర్చ జరుగుతుంది.

అఖిల భారత కాంగ్రెసు సంఘం ఈ సమావేశం ఢిల్లీలో జరుగుతుంది.

గౌహతీలో టి. టి. కె.

గౌహతి, జనవరి 10 : కేంద్ర మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ఇచ్చటికి వచ్చారు. ఇక్కడ ఆయన రెండు రోజులపాటు వుంటారు.

ఇండోనీషియాలో మావో పర్యటన!

జకర్తా, జనవరి 10 : చైనా కమ్యూనిస్టు పార్టీ అధినేత శ్రీ మావోసేటుంగ్, ప్రధాని చౌఎన్‌లేతోగాని, చైనాఅధ్యక్షుడు శ్రీ ల్యూషావోచితోగాని ఇండోనీషియాకు రాగల అవకాశం వున్నదని ఇండోనీషియా విదేశాంగ మంత్రి శ్రీ సుబాంద్రియో వెల్లడిచేస్తున్నారు.

ఈసారి రక్తంత్రాగే సైనిక పరిపాలన

పాక్ మంత్రి హెచ్చరిక : ప్రజాస్వామ్యం అవస్థ

ఢాక్కా, జనవరి 10: రాజకీయపక్షాలన్నిటినీ పరిస్తూ ఇప్పుడు శ్రీ ఆయూబ్ ఖాన్ జారీచేసిన ఆర్డినెన్సువల్ల పనిజరక్కపోతే తిరిగి దేశంలో సైనికశాసనం అమలు జరపవలసి రావచ్చునని పాకిస్తాన్ రవాణామంత్రి శ్రీ ఎ. పాబార్ నేడు సూచించారు.

"అయితే పూర్వపు సైనికశాసనానికి, ఈసారి సైనికశాసనానికి తేడావుంటుంది. ఈసారి సైనికశాసనం రక్తం కళ్లజూస్తుంది" అని గూడా ఆయన చెప్పారు.

మాస్కో, జనవరి 10 : అణుశక్తి శాంతియుతప్రయోజన సాధన విషయంలో సహకరించి పనిచేయడానికి రష్యా యుగోస్లావియాలు బెల్గ్రేడులో ఒక ఒప్పందంపై నేడు సంతకాలు చేసుకున్నాయి.

మార్కాపురం పంచాయితీ, టెండరు నోటీసు

కర్నూలు జిల్లా, మార్కాపురం పంచాయితికి సంబంధించిన యీ క్రింది సమోదైన పనులకు 24-1-63 తేది గురువారము 4 గంటలవరకు సీలువేయబడిన టెండర్లు పంచాయితి కార్యాలయములో పంచాయితి కార్యనిర్వాహణాధికారిచే తీసుకొనబడును. వివరములు పంచాయితీ పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	ధరావత్తు
1.	రాజాజీవీధి రోడ్డు సీలుకోటువేయుట	రు. 2,200	రు. 110
2.	వాయుదువీధి సీలుకోటు వేయుట	రు. 1,700	రు. 85
3.	దేవళంవీధి సీలుకోటు వేయుట	రు. 1,200	రు. 60

మార్కాపురం 7-1-63 (సం) జి. యస్. ఆర్. ఆంజనేయగుప్త, కార్యనిర్వాహణాధికారి.

ఫోను నెం. 297, 329 & 60. పోస్టుబాక్సు నెం. 42 గ్రామ్సు: "గ్రిస్"

శ్రీ భాస్కర ఆటోమోబైల్సు & జనరల్ ఏజన్సీస్

"శ్రీరామదాస్ బిల్డింగ్సు", కాకినాడ.

ప్రకటన

మా కాతాదారులకున్నూ, ఆంధ్ర రైతాంగమునకున్నూ యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా :

మా "జెట్టార్" డీజిల్ ట్రాక్టర్ల వ్యాపారాభివృద్ధికి యింతవరకు మెసర్స్ పార్‌మాగ్ ఇండస్ట్రీస్, భీమవరం, వారు వారికి తోచినరీతిగా నేటి వరకు మాకు సహాయపడినందుకు కృతజ్ఞత తెలియపరచుచున్నాము.

కాని యీ రోజున కొన్ని అనివార్య పరిస్థితులవల్ల, మెసర్స్. పార్‌మాగ్ ఇండస్ట్రీస్, భీమవరం వారితో, పై అడ్రసువారు 1-1-1963 నుండి వ్యాపార సంబంధములన్నిటినీ విరమించుకొన్నట్లుగా తెలియపరచుటకు చింతిస్తూయున్నారు. కాబట్టి అరోజునుండి, మెసర్స్ పార్‌మాగ్ ఇండస్ట్రీస్, భీమవరం వారితో మాకు ఎట్టి వ్యాపార సంబంధములులేవని మా శ్రేయోభిలాషులు అందరు తెలిసికొన గోరుచున్నాము.

ఇట్లు

సేల్సు మేనేజరు.

టెండరు నోటీసు నెం. 8/62-63

ప్రాజెక్టు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్

1. ఈ దిగువ నుదహరించిన పనులకు గాను సీలువేసిన టెండర్లు నాగార్జునసాగర్ కాలువ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీయరువారిచే (హిల్‌కాలనీ, విజయపురి నార్త్) వారి ఆఫీసునందు తే 11-2-63 ది సాయంత్రం 4 గం.వరకు తీసుకొనబడును.

వరుస నెం.	పని పేరు	యర్నెస్టుమని డిపాజిటు	కాల పరిమితి
1.	నాగార్జునసాగర్ కుడికాలువ మై 39-6-220 వద్ద 'L' క్లాసు వంతెన కట్టుట.	రు. 4,200	18 మాసములు
2.	నాగార్జునసాగర్ కుడికాలువ మై 31-4-250 వద్ద 'L' క్లాసు వంతెన కట్టుట.	3,100	18 మాసములు
3.	నాగార్జునసాగర్ కుడికాలువ మై 4/4 నుండి మై 5/4 వరకు త్రవ్వి కట్టవేయుట.	8,500	18 మాసములు
4.	నాగార్జునసాగర్ కుడికాలువ మై 6-1-362 వద్ద సర్ప్లస్ యస్ కేప్ కట్టుట.	4,000	18 మాసములు
5.	నాగార్జునసాగర్ కుడికాలువ మై 24/3 నుండి మై 24/4+330 వరకు త్రవ్వుట.	6,750	12 మాసములు
6.	నాగార్జునసాగర్ కుడికాలువ మై 26/1+440 నుండి మై 26/3+110 వరకు త్రవ్వుట.	3,200	12 మాసములు
7.	నాగార్జునసాగర్ కుడికాలువ మై 28/1+550 నుండి మై 28/2+220 వరకు, మై 28/7+330 నుండి మై 29/0 వరకు త్రవ్వుట	2,800	12 మాసములు

2. చేసిన పని విలువనుండి 7½% సెక్యూరిటీ డిపాజిటుగా బిల్లుల నుండి కట్టుకొనబడును.

3. ఒక్కొక్క పనికి టెండరు ఫారముల ఖరీదు సెల్సుటాక్సుతోసహా రు. 12-24 (పన్నెండు రూపాయల ఇరువదినాలుగు నయాపైసలు మాత్రం).

4. టెండరు ఫారముల దరఖాస్తులే 31-1-63 దాకోవుగా స్వీకరింపబడును.

5. టెండరు ఫారములు తే 1-2-63 ది తరువాత స్వీకరింపబడును.

6. కంట్రాక్టు ఫారము లంప్‌సం.

7. టెండరు ఫారముల ఖరీదు పే అండ్ అకౌంట్సు ఆఫీసరు (మాచర్ల) పేర ఇండియా లేక పైదరాబాదు స్టేటు బ్యాంకీల (బాంచీలలో చెల్లించి సమీప డ్రాఫ్టు టెండరుఫారముల దరఖాస్తుతో పంపవలెను.

(సం) యన్. వి. వలపతిరావు, సూపరింటెండింగు ఇంజనీయరు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 2

APPLICATIONS are invited for undermentioned posts from Indian citizens and persons of Indian origin migrated from Pakistan with intention of permanently settling in India, subjects of Sikkim or State of Pondicherry and subjects of Nepal or Tibetans who came over to India before 1-1-1962 with intention of permanently settling in India, subject to issue of certificate of eligibility in their favour. Age limits relaxable for Government servants except where otherwise specified. Upper age limits relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from Pakistan. No relaxation for others, save in exceptional circumstances, and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 9"x4" indicating thereon name of posts for which forms are required. Closing date for receipt of applications with treasury receipt or Crossed Indian Postal Order for Rs. 7.50 nP. (Rs. 1.87 nP. for Scheduled Castes and Scheduled Tribes) the 11th February, 1963 (25th February, 1963 for applicants from abroad). Commission may remit genuinely indigent and bonafide displaced persons' fee. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview.

1. One Director of Designs in the Department of Transport, Ministry of Transport & Communications. Post temporary but likely to continue indefinitely. Post reserved for Scheduled Caste/Tribe candidate, if such suitable candidate available; otherwise, to be treated as unreserved. Pay: Rs. 1300—60—1600—100—1800. Higher initial pay to specially qualified and experienced candidate. Age: 50 years and below. Qualifications: Essential: (a) Degree in Civil Engineering of a recognised University or equivalent; (b) Seven years' experience in a responsible capacity in the designing and construction of Civil engineering works, including harbour works.

2. One Research Officer (Economic) in the Industry Division of the Planning Commission. Post temporary but likely to continue: Pay: Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Higher initial pay to specially qualified and experienced candidate. Age: 40 years and below. Qualifications: Essential: (1) Master's or equivalent Hon's Degree in Economics of a recognised University. (ii) About 3 years' experience of analysis of Company Finances. (iii) Good background of financial administration and practical banking in relation to Industrial Finance.

3. One Research Officer (Mathematics), Central Water and Power Research Station, Poona, Ministry of Irrigation & Power. Post permanent. Reserved for Scheduled Caste. If no such suitable candidate is available, treated unreserved. Pay: Rs 400—40—800—50—950. Higher initial pay to specially qualified and experienced candidate. Age: 35 years and below. Qualifications: Essential: (1) Second Class Master's Degree in Mathematics of a recognised University. (ii) Experience of problems relating to one or more of the following: (a) Hydrodynamics. (b) Complex Variables. (c) Structures, (d) Electricity and Magnetism (e) Numerical analysis including researches in relaxation Methods.

4. One Director of Lighthouses and Lightships, Ministry of Transport & Communications. Post temporary but likely to continue indefinitely. Other things being equal, preference will be given to Scheduled Castes/Tribes candidate Pay: Rs. 900—40—1100—30—1300. Higher initial pay to specially qualified and experienced candidate. Age: 45 years & below. Qualifications: Essential: (1) Degree in Civil Engineering from a recognised University or equivalent; (ii) Considerable practical experience, preferably in maritime engineering, docks, harbours and other structural works with submerged foundations, in a responsible position.

5. Two Junior Scientific Officers, Defence Production Organisation, Ministry of Defence. Posts temporary but likely to be permanent. One post reserved for Scheduled Caste candidate. If no such suitable candidate is available, it will be treated as unreserved. Pay: Rs. 350—25—500—30 — 590— EB—30—800—EB—30—830—35—900. Higher initial pay to specially qualified and experienced candidates. Age: 30 years & below. Qualifications: Essential: 1. A Master's degree in Science or a degree in Textile Technology from a recognised University or equivalent, OR A diploma in Textile Technology from a recognised Institute followed by 2 years approved practical experience in Weaving and connected preparatory processes in a factory/Laboratory/reputed Cotton Mill. 2. Experience in quality control/Research/Development in the field of Textile Technology or in Textiles and fabrication of Textile Stores.

6. One Senior Scientific Officer, Grade I (Psychology), Defence Institute of Physiology & Allied Sciences, Research and Development Organisation, Ministry of Defence. Post temporary but likely to be retained on permanent basis. Post reserved for Scheduled Caste candidate. If no such suitable candidate is available treated unreserved. Pay: Rs. 700—50—1250. Higher initial pay to specially qualified and experienced candidate. Age: Preferably above 35 years. Qualifications: Essential: (1) Second Class Master's or equivalent Honours Degree in Psychology of a recognised University, (ii) About 5 years' Research experience in experimental Psychology.

7. One Traffic Manager in the Delhi Transport Undertaking of the Municipal Corporation of Delhi. Post permanent but appointment to be made on temporary basis. Other things being equal, Scheduled Castes/Tribes candidate will be preferred. Pay: Rs. 1100—50—1300—60—1600. Higher initial pay to specially qualified and experienced candidate. Age: Preferably below 45 years. Qualifications: Essential: (i) Degree of recognised University or at least Matriculation of recognised University or equivalent with qualifications in Road Transport operation (on traffic side), (ii) About 7 years' experience in responsible supervisory capacity in the Traffic Department of Road Transport Undertaking of Standing, preferably a City Transport Undertaking, (iii) Specialised knowledge of and experience in Transport Economics, Planning of routes, schedules and allied matters (evidence to be furnished with application).

8. One Assistant Manager (Leather Technologist), Indian Ordnance Factories Service, Class I. Post temporary but likely to continue. Reserved for Scheduled caste candidate if such suitable candidate available; otherwise treated as unreserved. Pay: Rs. 400—400—450—30—600—35—670 — EB—35—950. Higher initial pay to specially qualified and experienced candidate. Age: Between 30 and 40 years, for all including Government servants. Qualifications: Essential:— (1) Degree in Leather Technology, or in Chemistry followed by a Diploma in Leather Technology, of a recognised University, or equivalent, (ii) About four years' experience in responsible position in a modern tannery and currlery producing high class finished vegetables and chrome tanned leather.

9. One Deputy Director (Engineering) in Directorate of Sugar and Vanaspati, Ministry of Food and Agriculture. Post temporary but likely to continue. Reserved for Scheduled Castes/Tribes candidate if such suitable candidate available; otherwise, to be treated as unreserved. Pay:— Rs. 700—40—1100—50/2—1250. Higher initial pay to specially qualified and experienced candidate. Age:—45 years and below. Qualifications: Essential:— (1) Degree in Mechanical Engineering of a recognised University or equivalent; (ii) About five years' experience in Mechanical Engineering including designing, erection and operation of machines in sugar factories

10. One Senior Scientific Officer, Grade I, Research and Development Organisation, Ministry of Defence. Post temporary but likely to be made permanent. Pay:— Rs. 700—50—1250. Higher initial pay to specially qualified and experienced candidate. Age:— Preferably above 35 years. Qualifications: Essential:—(1) First class B.Sc. Degree in Chemistry with Post-graduate Degree/Diploma or equivalent qualification in Chemical Engineering. OR Master's Degree in Chemistry or Degree in Chemical Engineering/Technology of a recognised University/Institution or equivalent, (ii) At least five years' practical experience in a chemical factory.

11. One Principal Scientific Officer, Research and Development Organisation, Ministry of Defence. Post temporary but likely to be made permanent. Pay:—Rs. 1100—50—1200—100—1500. Higher initial pay to specially qualified and experienced candidate. Age:—Preferably below 50 years. Qualifications: Essential:—(1) At least a second class Post-graduate Degree in Dairy Technology OR Diploma or equivalent in Dairy Technology with at least second class B.Sc. Degree in Agriculture, (ii) About seven years' experience in the manufacture of dairy products.

**12. Five Assistant Research Officers (Processing) in the Central Institute of Fisheries

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ పౌష మా॥ తదియ 1963 సం॥ జనవరి 12 శనివారం ఈ తదియ తె. 4-52; ఆ శ్రేష పొ. 7-52; వర్జ్యం ఉ. 8-13 ల 9-53 కు.

బ॥ చవితి జనవరి 13 ఆదివారం ఆ॥ చవితి తె. 6-10; మఘ రా 9-30; వర్జ్యం ఉ. 8-41 ల 10-23 కు; వర్జ్య తె. 6-13 ల.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మవథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృత్తు సం॥ పౌష బ॥ తదియ
శనివారం

బంగారం కంట్రోల్

వ్యక్తులవద్ద బంగారం నిల్వల విషయమై ప్రభుత్వం విధించిన నిర్బంధాలు అనుకోకుండా అకస్మాత్తుగా వచ్చి పడినవి కాకపోయినా ఇవి ఇంత కఠినంగా ఉండటం కొంత ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ విధి నిషేధాలవల్ల ప్రభుత్వ లక్ష్యాలు ఎంతవరకు నెరవేరగలవో చెప్పలేం గాని తరతరాలుగా బంగారం వ్యాపారం చేస్తున్నవారు దెబ్బతినిపోవడం, రకరకాలనగల తయారీ వృత్తిలో ఉన్నవారు నిరుద్యోగులవడం, కొద్దీ గొప్ప బంగారం దాచుకున్న మామూలు జనం అధికారుల చేతులలో అవస్థల పాలవడం జరగవచ్చు.

దేశంలోకి దొంగచాటుగా బంగారం దిగుమతి కాకుండ అరికట్టడానికి, బంగారంపై ప్రజల వ్యామోహాన్ని తద్వారా గిరాకీని తగ్గించడానికి తామీచర్యలుతీసుకుంటున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. కాని, ఇటీవలి చర్యల వల్లనే బంగారం దొంగ దిగుమతులు చాలా తగ్గిపోయినవని, అందుచేతనే పడిపోయిన బంగారం ధర మళ్లీ పైకిలేచిందని వర్తకుల వాదం. ఈ మధ్య కాలంలో ఎంత బంగారం దొంగచాటుగా చేరిందో అర్థికమంత్రి లెఖ్ఖ లివ్వకపోవడంబట్టి, ఇంకా భారీ ఎత్తున చాటుగా దిగుమతి అవుతోందనుకోడం, పట్టి అను మానమే మోనని పిస్తోంది. ఇక బంగారంపై ప్రజల వ్యామోహ మన్నది అనాదిగా వస్తున్న విషయం. ఏ కాలానికైనా, ఏ పరిస్థితిలోనైనా అది విలువగల లోహమని, కష్టకాలంలో ఆదుకోగలదని ప్రతి దేశంలోనూ ప్రజల నమ్మకే, దానిపై వారి వ్యామోహానికి ముఖ్యకారణం. విశేషించి మన దేశంలో, ఆభరణాల రూపేణా అయితేనేం, ఇతర వస్తువుల రూపేణా అయితేనేం స్త్రీధనంగా చెల్లుబాటు అవుతోంది. వన్నె తగ్గించినా, విలువ లేదని ప్రచారం సాగించినా, వ్యామోహాన్ని తగ్గించడమన్నది ఇంతలో సాధ్యమయ్యే పనికాదు.

ఈ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ తమవద్ద ఉన్న ఆభరణాలు మినహా తతిమ్మా బంగారం ఎంత పరిమాణమెంతో కూడను నిమిత్తం నియమింపబడే అధికారులకు నెలరోజులలోగా తెలపాలని ప్రభుత్వం శాసిస్తోంది. దేశంలోగల సుమారు 4 వేల కోట్ల రూపాయల విలువగల బంగారంలో రు 1800 కోట్ల వరకూ దొంగడబ్బు బంగారం రూపంలో ఉన్నదని ప్రభుత్వం అంచనా వేయడంవల్ల, ఆదొంగ బంగారం నిల్వలను బయటికి లాగడానికి ఈనిబంధన చేసింది. దొంగ నిల్వలను ముఖ్యంగా దేశానికి అవాంతర పరిస్థితి ఏర్పడిన ఈ తరుణంలో బయటకు లాగవలసిందే కాని అందుకు ఈనిబంధన ఏమాత్రంతో డ్డడగలదన్న దే ప్రశ్న. విలువతగ్గినా తమడబ్బు బంగారం రూపంలో ఉండటం ఏనాటికైనా మంచిదనుకున్న వారు తమకుతామై ముందుకు వచ్చి తమవద్ద ఎంత బంగారం ఉన్నదీ తెలియజేస్తారనుకోడం భ్రమ. ఎవరివద్ద ఎంత బంగారం ఉన్నదీ ప్రభుత్వానికి తెలియదు కనుక తమనెవ్వరూ పట్టుకోలేరన్న ధీమాతో ఉండటంకూడా సహజం. పైగా ఈ నిబంధనలో ఆభరణాలను మినహాయించడంవల్ల, ఇప్పటి నుండీ ఈ నెల రోజులలో తమవద్దనున్న బంగారాన్ని యావత్తు ఆభరణాలుగా మార్చివేయడానికికూడా ప్రయత్నించవచ్చు. పెద్దమొత్తం బంగారం కలవాళ్లంతా ఆపని చేసినట్లయితే ప్రభుత్వ లక్ష్యానికి తప్పకుండా విఘాతం కలుగుతుంది. ఒకవేళ అంతా ఆభరణాలుగా మార్చడం సాధ్యం కాని పక్షంలో, గుట్టు చప్పుడుగా బంగారం బాండ్లలోనైనా పెట్టుబడి పెడతారుగాని ఇంత తమవద్ద ఉన్నది అని చెప్పడం బహుశః జరగదు.

పోతే కొద్ది బంగారం గల ప్రజలు-అధికారులచేతుల్లో నిర్బంధాలకు గురిఅయ్యే అవకాశం ఉన్నది. ఈప్రభుత్వ ఉత్తర్వులు మారుమూల ప్రాంతాలకుచేరడానికి జనానికి, అవి అర్థం కావడానికి నెలరోజుల వ్యవధి ఏమాత్రంచాలదు. వ్యవధిపెంచడమే గాకుండ, గడువులోగా తమవద్దఉన్న బంగారం ఎంతో తెలియపరచినా, ఆబంగారాన్ని ప్రభుత్వం డబ్బుఇచ్చికొంటుందే గాని జప్తుచేసి కాజేయదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలి. అలాంటి భయంపోయి నమ్మకం కుదిరితేగాని జనం ముందుకు రారు.

ఆభరణాలను, ముఖ్యంగా ఆడవాళ్ల మెడలోని నగలను ముట్టకోవడమంటే, మన దేశంలో అది చాలా ప్రమాదకరమైన ఫలితాలకు దారితీస్తుంది కాబట్టి, ఈ నిబంధనలనుండి వాటిని మినహాయించడంలో ప్రభుత్వం చాలా సబబైనపని చేసింది. ఆర్థికమంత్రి అన్నట్లు, ఇందుకు కొన్నివేల కుటుంబాలు సంతోషిస్తాయనడంలో సందేహంలేదు. కాని ఆభరణాలుమార్చి వాటితోనే కొత్తవి చేయించుకొన్నప్పుడు 14 వ క్యారెట్ పన్నెకు మించి చేయించుకోరాదన్న నిషేధం చాలామందికి అసంతృప్తి కలిగిస్తుంది. ఇతర దేశాలలో పద్ధతి ఏమైనప్పటికీ, మన దేశంలో మాత్రం మేలిమి బంగారంపైనే మోజు ఎక్కువన్నసంగతి తెలియనిదికాదు. అదేవిధంగా ఆభరణాలు కాకుండా, ఇతర బంగారు వస్తువుల పరిమాణంపై పెట్టిన పరిమితికూడా చాలా తక్కువగా ఉన్నది. మైనర్లకు 20 గ్రాములు (2½ కాసులు), ఇతర్లకు 50 గ్రాములు (8 కాసుల పైచిలుకు) మాత్రం ప్రభుత్వం అనుమతిస్తోంది. ఈ పరిమితి విషయంలోకూడా అసంతృప్తి ప్రబలవచ్చు.

ఈ నిబంధనల ననుసరించి, ఆభరణాలు మినహా ఇతర బంగారు వస్తువులు తయారుచేసేవారందరూ విధిగా లైసెన్సు పొందాల్సి వుంటుంది. ఇలాంటి వారు దేశంలో వేలసంఖ్యలో వున్నారు. వీరందరూ లైసెన్సు పొందటం సాధ్యమా? అదీగాక ఇతర వస్తువుల పరిమాణంపై పరిమితి కఠినంగా ఉన్నందున ఈ బాధితువారు చాలామందికి పనిలేకుండా పోయే ప్రమాదం ఉంది.

దొంగ బంగారం నిల్వలను వెలికి లాగడంలో సెంట్రల్ ఎక్సైజు అధికారులకిచ్చిన అధికారాలు ఎక్కువ మోతాదులోనే ఉన్నవి. వీరి చర్యలపై ప్రభుత్వానికి అప్పీలు చేసుకోవడం వినా కోర్టులకు వెళ్ళే అవకాశం లేదు.

ప్రభుత్వం సంకల్పించిన చర్యలు, నిబంధనలు కఠినంగా ఉన్నప్పటికీ, మొత్తంమీద ఆచరణలో ఔదార్యంచూపి, జనాన్ని యాతనలకు గురిచేయకుండా చూచినట్లయితే, కొంత వరకూ సత్ఫలితాలు కలుగవచ్చు. ఈ నిర్బంధాలకు ముఖ్యకారకులైన, బంగారం నిల్వదారులు, ఇప్పటికైనా తమ ధోరణి మార్చుకుని, బంగారు బాండ్లలో విరివిగా పెట్టుబడిపెట్టి సహకరించగలరని, తద్వారా ప్రభుత్వంకూడా ఈ నిబంధనలను అమలు జరపడంలో కొంత ఔదార్యాన్ని చూపడానికి వీలేర్పడగలదని ఆశిస్తున్నాం.

నీఫాప్రాంతంలో 12రోజుల్లో 34సార్లు చైనా సేనలచేయుద్ధవిరమణఅతిక్రమణ

కామెంగ్ డివిజన్‌లో ఆరుచోట్ల భారత సైన్యాలపై కాల్పులు

తవాంగ్‌లో ఇంకా విరోధి తిష్ఠ: తిరిగివస్తున్న భారత్ జవాన్లకు తెగల సహాయం

న్యూఢిల్లీ, జనవరి 10 :

నవంబరు 21 డిసెంబరు 2 మధ్యకాలంలో చైనా తన యుద్ధ విరమణను తానే 34 సార్లు ఉల్లంఘించిందని ఇదంతా నీఫాలో చైనా పదాతిబలాలు చేసిన పనేనని విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

తుపాకులతోను, మరతుపాకులతోను చైనా సైనికులు భారత సైనికులపై కామెంగ్ డివిజన్‌లో ఆరుచోట్ల కాల్పులుచేశారు.

బ్రిగేడియర్ హోషియార్‌సింగ్, ఆయన జట్టుపైన, చైనీయులు నవంబరు 27 మధ్యాహ్నం తెంగలోయలో దాడిచేసి సింగ్‌ను పట్టుకున్నారని కూడా చెప్పారు.

తవాంగ్‌లో చైనా సైనికులు ఇంకా తిష్ఠవేసే వున్నారని జాంగ్ మాత్రం భారత పరిపాలనలో వున్నదని తెలియజేశారు. వలాంగ్-కిబుటూ మధ్య మందుగుండు నిపరితంగా నాటినందువ పరిపాలనా పీఠందిని వలాంగ్ వద్దనే విలివేయుంచవలసి వచ్చిందని అన్నారు. సేలాకు 6 మైళ్ళు దక్షిణంగావున్న సెంగె గ్రామానికి పౌర పరిపాలనాబృందం ఒకటి బయలుదేరి వెళ్ళింది.

చైనా ఆక్రమించుకొన్న నీఫా గ్రామాలలో పౌర జనాభాను తమవైపు త్రిప్పుకోవడానికి రకరకాల ఆకర్షణలు చూపెట్టి కలినిమెలిసి తిరిగారుగాని ఖాళీచేసి వెళ్ళే సమయంలో భారత అధికార బృందాలతో మాత్రం చాలా ముభావంగా వుంటూవచ్చారు. పైగా నీఫాణాన గ్రామం విడచి వెడతారా చిట్టచివరిదాకా తెలియనివ్వలేదు. చాలారహస్యంగా వుంచేవారు. వలాంగ్, మచూకా, దిరాంగ్‌లలో ఇట్టి సంఘటనలే జరిగాయి.

బోండిలా పతనానంతరం వెనక్కి వస్తున్న భారతసైనికులకు ఆకా, ఖోవా తెగవారు ఎంతో సహాయం చేశారని ఒక మూలస్థానరం నిర్వాహకాధికారి శ్రీ బి. ముఖర్జీ తెలియజేశారు. మన సైనికులను చూడగానే భోజనంపెట్టి, ఆశ్రయం కల్పించడమేగాక సరియైన సురక్షితమైన మార్గాన్నిచూపి దారిలో తినడానికి కొంత ఆహారం కూటగట్టి ఇచ్చారట. ఉన్ని కోట్లు, మేకలు, కోడిగ్రుడ్లు, అన్నీ ఆశరుచేసే శారని కూడా తెలిపారు. చైనాదాడి జరగగానే వారిలో చాలామంది అడవులలోని పారిపోయారని, భారత ప్రభుత్వాలన తిరిగి వీర్పడేవరకు గ్రామాలకు వెళ్లరాదని వారు నిశ్చయించుకున్నానని వివరించారు. గాయపడ్డ ఒక సైనికునికి మూడురోజులు ఆశ్రయమిచ్చి చేతనయిన చికిత్సచేసి చైనావారు గుర్తించకుండా తమ తెగ వేసుకునే దుస్తులను ఇచ్చి పంపిన సంఘటనకూడా శ్రీ ముఖర్జీ వెల్లడించారు.

చైనా యుద్ధవిరమణ హామీలను తాము నమ్మబోమని తవాంగ్ మఠం ప్రధాన 'లామా' ఛెంపొకెసాంగ్ పూర్వే నేడు బ్రహ్మపూర్‌వద్ద తమవద్దగల నిలువలను ప్రకటించి, యిక నుంచీ జరిగే వ్యాపారపు లెఖ్ఖలను నిపరంగా వ్రాసునుంటూ ఉండటమే, నగ కట్టుకాని యితర బంగారం ఉన్నవారు. తమకది ఎక్కడి నుంచి లభించిందీ వెల్లడించాలని యీ ఉత్తరువులో ఎక్కడాలేదు.

వ్యాపారస్థులు వ్యాపారాన్ని వృద్ధిప్రారంభించటానికి లైసెన్సుకు దరఖాస్తు చేయటానికి ముందు, యీ ఉత్తరువులు జారీ అయిన తేదీనుంచి ఒక మాసంలో జిల్లాగా తమవద్దగల ఆభరణాలు, నగకట్టుకాని యితర బంగారపు నిలవలను ప్రకటించాలని ఈ కొత్తనిబంధనలు తెలుపుతున్నాయి.

లైసెన్సు పథకం, మొత్తం బంగారపు వ్యాపారానికి అంతటికీ వర్తిస్తున్నందువల్ల, నగకట్టుకాని యితర బంగారపు వ్యాపారం లైసెన్సులు పొందిన వ్యాపారస్థుల చేతుల్లోనే ఉంటుంది. కొత్త ఆభరణాలకు బంగారం కొనుక్కోవాలనుకునే బంగారపు పనివారు, వ్యక్తులు లైసెన్సు పొందిన వ్యాపారస్థునివద్దనుంచి పర్మిట్ పొందవలసి వుంటుంది.

ఈ పెళ్లిళ్ల సీజన్‌లో ఒక పెండ్లికుమార్తె తండ్రి ఎవరైనా తనకుమార్తె ఆభరణాల నిమిత్తం 50 గ్రాముల పైచిలుకు బంగారం కొనవుంటే, ఆ మొత్తం ఎంతో వెంటనే ప్రకటించి, ఆ బంగారాన్ని ఆభరణాలక్రింద మార్చటానికి పర్మిట్ తీసుకోవాలి. అదిగూడా 14 కారట్లకంటే ఎక్కువబంగారం ఉండేటట్లు నగలు చేయించరాదు.

తమ కుమార్తెల వివాహసమయాల్లో బంగారపు ప్లేట్లు, 'టీ'పెట్లు, సిగరెట్ కేసులు మొదలైన వస్తువులను బహూకరించగోరేవారు లేదా తాము అక్రమంగా సంపాదించిన డబ్బును బంగారంకింద మార్చగోరేవారు యీ మొదలైన వీకొద్దిమంది ధనికులో తప్ప సామాన్య ప్రజలుగాని, మధ్య తరగతివర్గాలుగాని యీ బంగారపు నియంత్రణ నిబంధనల మూలంగా నష్టపడరని యిక్కడ భావిస్తున్నారు. దొంగ బంగారపు వ్యాపారాన్ని అణచివేయటమే ప్రభుత్వంయొక్క ప్రధాన లక్ష్యం.

ఎవరైన దొంగ బంగారాన్నికొన్నా,అమ్మినా అతని లైసెన్సు రద్దుచేయబడుతుంది. అతని మీద చర్యగూడా తీసుకోబడుతుంది.

భారత వ్యాపారమండలి ఉపాధ్యక్షుని విజ్ఞప్తి

బెంగుళూర్ జనవరి 10: భారత వ్యాపారస్థులమండలి (బొంబాయి) ఉపాధ్యక్షుడు శ్రీ జి. డి. సోమానీ యిక్కడ ఒక ప్రకటనచేస్తూ, ప్రస్తుత అసాధారణ పరిస్థితిలో ఎవరూ బంగారం కొనరాదని ఆర్థిక మంత్రి చేసిన విజ్ఞప్తిని ప్రజలు ముఖ్యంగా వ్యాపారస్థులు హృదయపూర్వకంగా పాటించవలసినదిగా కోరారు.

దేశం అంతటా సెంట్రల్ ఎక్సైజు ఉద్యోగులు బంగారపు దుకాణాలను సందర్శించటం అప్పుడే ప్రారంభమైంది. ముఖ్యంగా వీరు ఆయా రాష్ట్రప్రభుత్వాల అమ్మకం పన్ను చట్టాలకింద బులియన్ వ్యాపారానికి లైసెన్సులుపొందిన వ్యాపారస్థులవద్దకు వెళ్ళి, వారివద్దగల ఆభరణాలను, యింకాయితర రూపాల్లోఉన్న బంగారాన్ని నగరుకు నిలవ తీయటంలో (స్టాక్ టేకింగ్) తోడ్పడుతున్నది.

ఈ ఉద్యోగులు, వ్యాపారులను పీడించకుండా, ఈ కొత్త నిబంధనలను వారు ఖచ్చితంగా పాటించగలిగేటట్లు, వాటిని సరిగా విడమరచి చెప్పవలసినదిగా, అధికారులు, ఇన్‌స్పెక్టర్లకు ఉత్తరువులు జారీ చేసినట్లు తెలుస్తున్నది.

బంగారపు వ్యాపారులకు లైసెన్సులిచ్చే యీ పథకం గ్రామాల్లోని మామూలు, సాధారణ లక్షమంది బంగారపు పనివారికి యిప్పుడు కొంతకాలంవరకు వర్తించదని సూచిస్తున్నారు. వ్యక్తిగతమైన బంగారపు కొనుగోళ్లను ప్రభుత్వము నిషేధించినందువల్ల, వీరు, పరిసరగలను చేరగొట్టి 14 కారట్ల కంటె తక్కువ బంగారంగల నగలనే తయారు చేయవలసి ఉంటుంది. దీని మూలంగా వారి వ్యాపారం దెబ్బతినే అవకాశం లేకపోలేదు.

సంస్థలుగాని, వ్యాపారస్థులుగాని, బంగారపు బాండ్లనుకొనుగోలుచేయటానికి తమ వద్ద ఎంత బంగారం ఉన్నదీ ఒకసారి ప్రకటించి నప్పుడు వారికి అలాంటి అవకాశం ఎప్పుడూ ఉంటుంది.

కొర్తగా ప్రకటించబడిన యీ నియంత్రణ చర్యలు, బంగారపు జమ వ్యాపారాన్ని నేవంగా నిషేధించవు. వ్యాపారస్థులు చేయవలసిన దల్లా యీ ఉత్తరువు జారీఅయిన (నిన్న) తేదీన తమవద్దగల నిలవలను ప్రకటించి, యిక నుంచీ జరిగే వ్యాపారపు లెఖ్ఖలను నిపరంగా వ్రాసునుంటూ ఉండటమే. నగ కట్టుకాని యితర బంగారం ఉన్నవారు. తమకది ఎక్కడి నుంచి లభించిందీ వెల్లడించాలని యీ ఉత్తరువులో ఎక్కడాలేదు.

చైనా పవ్రర్తన

మహాయాన బౌద్ధ గురువు ఖండన

పాట్నా, జనవరి 8: ఆసియాలో, ముఖ్యంగా భారతదేశంలో చైనీయుల ప్రవర్తన వల్ల బౌద్ధప్రపంచం అంతరాత్మకు పెద్ద దెబ్బ తగిలిందని, మహాయానవర్గం అధిపతి, జపాన్ బవుద్దసంఘం అధ్యక్షుడు అయిన శ్రీ నిచిదట్సాపుజీ నేడు ఇక్కడ విలేఖరులకు తెలియజేశారు.

చైనీయులు పాగిమ్మన్న "రక్తం-బులెట్లు" ఆరాధన ప్రపంచం మొత్తంమీద శాంతి కాముకులందరికీ సంభ్రమాశ్చర్యాలు కలిగిస్తోందనీ, మానవజాతి సర్వనాశనం కాకుండా ఉండాలంటే దానిని నిరోధించేందుకు తగుచర్యలు తీసుకోవాలనీ ఆయన సూచించారు.

అధర్మంనుంచి ప్రపంచాన్ని కాపాడేబాధ్యత బుద్ధభగవానునికన్న భారతదేశమీదనే ప్రాచీన కాలంనుంచీ ఉంటూవచ్చిందనీ, చైనీయుల దురాక్రమణవల్ల, శాంతి పాలకులను కాపాడే మరొక అవకాశం ఇప్పుడు భారతదేశానికి వచ్చిందనీ శ్రీ ఫుజీ అన్నారు.

క్రమశిక్షణే జాతిబలం

ఆచార్య భావే అభిభాషణ

కలకత్తా, జనవరి 10: భీర్‌భూం జిల్లాలో బారాపాలీ నగర్‌లో ప్రార్థనాసమావేశంలో మాట్లాడుతూ ఆచార్య వినోబాభావే "జాతి యొక్క బలం క్రమశిక్షణలోనే వున్నదనిఉద్ఘాటించారు.

"బ్రిటిష్‌వారినుండి మనం చాలా లక్షణాలను అలవరచుకున్నాము. దురదృష్టం అట్లుండి, వారి చెడ్డ లక్షణాలు అబ్బినట్లు, మంచి లక్షణాలు మనకు అబ్బలేదు" అన్నారు.

బ్రిటిష్ ప్రజల గొప్పతనం అంతా వారి శీలంలో వుంది. క్రమశిక్షణలో వుంది. మనం అక్రమ శిక్షణను అలవరుచుకోవాలి. నిర్భయత్వాన్ని అలవరుచుకోవాలి. అప్పుడే విదేశీ దురాక్రమణను మనం శక్తివంతంగా నిరోధించగలం తాము అని గూడా ఆయన ఉద్ఘాటించారు.

కొలంబో రాజ్యాల ప్రతినిధులు :

ఆలీసబ్రి-ఆఫోరిఅట్టా

చైనా-భారత వివాదంపై కొలంబోలో జరిగిన 6 తటస్థరాజ్యాల సమావేశంలో శ్రీ అలీసబ్రీ ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధిగా పాల్గొన్నారు. శ్రీ అలీసబ్రీ ఐక్య అరబ్ రిపబ్లిక్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు. ఈ పదవి ప్రధానిపదవితో సమానమైనది.

1952 జూలైలో ఈజిప్టులో విప్లవము తెచ్చిన అధికారవర్గంలో శ్రీ అలీసబ్రీ ఒకరు. 1920 లో జన్మించారు. 1939 లో సైనిక కళాశాల నుండి పట్టముపుచ్చుకొని, సైనిక విద్యాశాల (ఎర్ అకాడమీ)లో చేరారు. 1940 లో ఒక సైనికదళాధికారి అయ్యారు. 1948 లో జరిగిన పాలస్తీనా యుద్ధంలోపాల్గొన్నారు.

అధ్యక్ష వ్యవహారాల మంత్రిగా అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వ శాఖలన్నిటిలో సంబంధము పెట్టుకొని, ఆయా శాఖలకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వుండటము, అరబ్ రిపబ్లిక్ ప్రజాజీవితానికి సంబంధించిన అన్ని అంశాలను చూస్తుండటము. అరబ్ రిపబ్లిక్ విదేశ సంబంధాల నిర్వహణ శ్రీ ఆలీసబ్రీ చేయవలసినవని. కైరో సందర్శించే విదేశ నాయకులను చాలామందిని శ్రీ అలీసబ్రీ కలుసుకొని మాట్లాడారు. మంత్రులు ముఖ్యమైన పనిపై విదేశాలకు వెళ్లడము సంభవించినప్పుడు వారి బాధ్యతలను కూడా శ్రీ అలీసబ్రీ వహించేవారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధ్యక్ష పదవిని శ్రీ అలీసబ్రీ యిటీవలే స్వీకరించారు. అయినప్పటికి అరబ్ రిపబ్లిక్ విప్లవానికి సంబంధించిన సర్వవిషయాలలో శ్రీ అలీ సబ్రీకి 10 ఏండ్లుగా సన్నిహిత సంబంధముంది. ముఖ్యమైన యీ పదవికి శ్రీ అలీ సబ్రీని ఎందుకు తాను ఎంచుకున్నదీ అధ్యక్షుడు శ్రీ నాజర్ స్వయంగా అరబ్ రిపబ్లిక్ ప్రజలకు రేడియో ప్రసారం ద్వారా వివరించారు.

అధ్యక్షుడు శ్రీ నాజర్ యిలా అన్నారు: "ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధ్యక్షులుగా శ్రీ అలీ సబ్రీ నియమించబడుతారు. ఎందుకు అలీ సబ్రీనే నియమించారి? అంటే, విప్లవ కార్యక్రమాలన్నిటిలో శ్రీ అలీ సబ్రీకి సన్నిహిత సంబంధమున్నది. మంత్రులలో సన్నిహితత్వమున్నది. మంత్రుల కృషిని సమన్వయ పరచారు."

శ్రీ అలీ సబ్రీకి ఆఫ్రోఏషియా వ్యవహారాలు బాగా, కుణ్ణంగా తెలుసు. శ్రీ అలీ సబ్రీ బాండుంగ్‌కు, ఆఫ్రోఏషియా దేశాల సమావేశమంటూ లేదు. అధ్యక్షుడు శ్రీ నాజర్ తోపాటు బాండుంగ్‌కు, బెల్‌గ్రేడ్‌కు కూడా వెళ్లారు. గమక శ్రీ అలీ సబ్రీ ఐక్య అరబ్ రిపబ్లిక్ ఆఫ్రోఏషియా విధానాల కర్తలలో ఒకరు.

అధ్యక్షుడు శ్రీ నాజర్‌కు సన్నిహితసహచారి అయినందున ఆఫ్రోఏషియా సమస్యలు గూర్చి అధ్యక్షుడు శ్రీ నాజర్ ఆలోచనను తీరును శ్రీ అలీ సబ్రీ వివరించగలరు. అధ్యక్షుని విధానాలను విజయవంతంగా అమలు జరుపగలరు. శ్రీ అలీ సబ్రీ దౌత్యానుభవము ఆఫ్రోఏషియా వ్యవహారాలకు మాత్రమే పరిమితముగాదు. విస్తృతమైన చాలా ముఖ్యమైన అంతర్జాతీయ బాధ్యతలను కూడా శ్రీ అలీ సబ్రీ విజయవంతంగా నిర్వహించారు. ఉదాహరణకు లండన్‌లో జరిగిన సూయజ్ కాల్వ వినియోగదార్ల సమావేశానికి హాజరయ్యారు. ఆ తరువాత సూయజ్ సమస్య నూతన అంశముపై భద్రతా మండలి చర్చలకు హాజరయ్యే నిమిత్తము న్యూయార్కు వెళ్ళారు. ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు ఆయుధాల కొనుగోలు ఒప్పందాన్నిగూర్చి అమెరికా ప్రభుత్వములో సంప్రతింపులు జరిపినది శ్రీ అలీ సబ్రీయే. పోలియట్ రష్యాతో ఆయుధాల కొనుగోలు ఒప్పందాన్ని పూర్తి చేసుకోవడంలో ప్రముఖపాత్ర వహించినదికూడా శ్రీ అలీ సబ్రీయే.

శ్రీ అలీసబ్రీ రోజుకు 18 గంటలు పని చేస్తారు. ఆయన అసాధారణమైన జ్ఞాపకశక్తిగూర్చి ఆయన స్నేహితులు తరచు మాట్లాడుతుంటారు. స్కూలు కు వెళ్ళే వయస్సునుండే అసాధారణమైన జ్ఞాపకశక్తి ఆయన కబ్బినది. (నాసుకున్న నోట్సు చూడకుండా పూర్తి గణాంకాలతో కేసును వివరంగా చెప్పగల మేధాని శ్రీ అలీసబ్రీ.

ఆఫోరీ - అట్టా

ఘనా వ్యాయశాఖ మంత్రి శ్రీ కోఫీ-ఎసాంటే అఫోరీ-అట్టా అధ్యక్షుడు నుక్రుమా ప్రభుత్వంలోని మంత్రులలో కెల్లా ఎక్కువ అనుభవజ్ఞుడు; వయోవృద్ధుడు. అధికారంలో వున్న 'పీపుల్స్ పార్టీ'లో ఉన్నతాధికారులలో ఒకరు. 1912 లో కిబిలో జన్మించారు. ఆకిమ్-అబువాక్వాలోని ఒకప్రాంతంలో కిబివుంది. ఘనా ఎనిమిదిప్రాంతాలుగా విభజించబడినది. శ్రీ ఆఫోరీఅట్టా మాంటిసిసిమ్ స్కూలులో, ఆచిమోటాలో చదువుకున్నారు. ఈరెండూ ఘనాలోని ప్రముఖ సెకండరీ పాఠశాలలు. తరువాత దబ్లిన్‌లోని ట్రినిటీకాలేజిలో విద్యాభ్యాసం కొనసాగించారు.

మొదట అబువాక్వాస్టేట్ కాలేజిలో ఉపాధ్యాయుడుగా చేరారు. తన తండ్రి స్థాపించిన యీ కళాశాలలో 6 ఏండ్లపాటు ప్రిన్సిపాల్ పదవిని నిర్వహించారు.

1947 లో ఉపాధ్యాయవృత్తి వొదులుకొని, న్యాయశాస్త్రము చదువుకోవేందుకు బ్రిటన్ వెళ్ళారు. ఆ సంవత్సరమే మిడిల్ టెంపుల్‌లో పట్టభద్రులయ్యారు. 1951 లో న్యాయవాది అయ్యారు.

1951 లో ఘనాకు తిరిగివచ్చాక శ్రీ ఆఫోరీఅట్టా కన్వెన్షన్ పీపుల్స్‌పార్టీలో చేరడంద్వారా రాజకీయాల్లో ప్రవేశించారు. 1961 సెప్టెంబరువరకు స్థానిక ప్రభుత్వ శాఖమంత్రిగా వుండినారు. 1961 సెప్టెంబరులో వ్యాయశాఖమంత్రిగా నియమితులైనారు.

జవాను మరణం

చండీఘర్, జనవరి 10: పంజాబు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ గ్యాన్‌సింగ్ కాల్సన్ నేడు కారు ప్రమాదంలో చిక్కుకున్నారు.

అతనికారు గ్రాండ్‌ట్రంక్ రోడ్డుమీద సోనూ సోవేట్‌వద్ద ఎదురి వెట్టుకు కొట్టుకుంది.

లేఖలు

ఖాదీ గ్రామోద్యోగ సంఘంలో ఉద్యోగాలు

ఆర్యా!

ఖాదీ గ్రామోద్యోగ కమిషన్‌లో పనిచేయుచున్న అంబరు కార్యకర్తలు స్కూలుఫైనల్ పరీక్షయందు వుత్తీర్ణులై అంబరు విద్యాలయమందు ఆరుమాసముల శిక్షణపొందుతూ మూడు మాసములు ప్రాక్టికల్ శిక్షణ పొందిన పిదప రూ 65లు జీతముపై వుద్యోగము ఇచ్చుచున్నారు. పై లెక్కన ట్రెయినింగు లొమ్మిది మాసములేగాక మధ్యమధ్య కట్టీ కలాయిని, పక్కీ కలాయిని, అటూట్ కలాయిని, గేరుపీల్సుని ఎన్నెన్నో ట్రెయినింగు లిచ్చుచున్నారు. ఎన్నాళ్లు ఎన్ని ట్రెయినింగులు పొందినా! ఎన్నేళ్లు సర్వీసు యున్నప్పటికి కన్సాల్టేట్‌పేరు 65 రూ. లుతప్పా ఇంక్రిమెంట్లుగాని, ప్రమోషన్‌గాని లేవు. బదవతరగతియందు పట్టబద్రులై పట్టు సాలిజాతికి చెందియున్నచో ట్రేడింగ్ కార్యకర్తగా రూ 65లు మీద వుద్యోగముఖచ్చుకు సంవత్సరమునకు ఒకగ్రేడు ఒక ఇంక్రిమెంటు చొ. మూడు సంవత్సరములకు 120 రూ. పొందగలుగుచున్నారు. వీరికి ఎవ్విధమైన ట్రెయినింగు అవసరములేదు.

ఇటీవల ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ వారినుండి ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ బోర్డువారు తీసుకొన్న సెంటర్లలో పనిచేయుచున్న కార్యకర్తలకు ఖాదీ కమిషన్ వారు చేసినట్టి దారుణం కాకుండా జాతి, మత భేదములువీడి సెంటర్లలో పనిచేయుచున్న కార్యకర్తలకు సర్వీసను, అర్హత (క్వాలిఫికేషన్)ను బట్టి ప్రమోషన్లు ఇంక్రిమెంట్లు ఇచ్చి నిరుత్సాహముగా యున్నట్టి అందరు కార్యకర్తలకు తగు ప్రోత్సాహమిస్తారని ఆశిస్తూయున్నాను.

(మర్రివలస) ఎం. పి. రమణ.

* * *

ఆంధ్ర పండితుల జీ. ఓ.

ఆర్యా!

31—12—62 వ తేది ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖాధికారుల కార్యాలయం నుండి ఒక జి. వో, అన్ని హైస్కూళ్లకు జారి అయినది. పై జీ. వోలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయము నందలి 'ఏ— విద్వాన్ పట్టపరీక్షలో సంస్కృతము 'మెయిన్' అనియు, తెలుగు 'సబ్సిడరి' అనియు వివరించి ఏ— విద్వాన్ పట్టబద్రుడైనవ ఆంధ్ర పండిత పదవి కనర్హుడని తెల్పియున్నారు.

ఈ నిర్ణయము పలువురు ప్రాచ్యభాషా పట్టబద్రులకు వర్తించే ప్రమాదముకలదు. ఆంధ్ర విశ్వవిద్యాలయమునందరి భాషా ప్రవీణ పట్టబద్రులకు సైరము సంస్కృతము 'మెయిన్', తెలుగు సబ్సిడరిగానే ఉన్నవి. 'భాషాప్రవీణ ఏ— విద్వాన్, పట్టాలకు పేరువేరేకాని భాషావిషయక తారతమ్యమేమీలేదు. ఈ పట్టబద్రులు తిరుపురు ఆంధ్రప్రదేశ్ ఉన్నత పాఠశాలందు ఆంధ్ర పండితులుగానే ఉద్యోగము నిర్వహించుచున్నారు. వీరిలో గ్రేడు 1, క్యాటగిరిపిలిచిన వారి సంఖ్యకూడ హెచ్చుగా ఉన్నది. పై జీ. వో ప్రకారము వీరందరుకూడ 'తెలుగు పండితులుగా మండుట కవకాశము కోల్పోవలసిన వారవుతారు. కాని యీ' జీ. వో, నిర్ణయము చాలా విచారకరమైనది.

ఆంధ్ర వాఙ్మయమునకు సంస్కృతము పునాదివంటిది. ఇది మనమువాడిగ ఏర్పిన సత్యం ఉన్నతపాఠశాలా కళాశాలలలో మనము బో

గ్రామీణ సేవాదళాలు స్వచ్ఛందశ్రామిక సంస్థలు

కృష్ణా, చిత్తూరు, కడప, పశ్చిమగోదావరి జిల్లాలలో అమలుకు ఏర్పాట్లు

బందరు, జనవరి 4 : గ్రామస్వచ్ఛంద సేవాదళం, కార్మికరక్షణ బ్యాంకులను ప్రభుత్వ పథకం ప్రకారం కృష్ణాజిల్లాలోని అన్నిగ్రామాలలో ఏర్పాటుచేయాలని కృష్ణాజిల్లా పరిషత్తు ఏకగ్రీవంగా తీర్మానించింది.

జిల్లాపరిషత్తు అత్యవసర సాధారణసమావేశం అధ్యక్షులైన మాగంటి అంకినీడు అధ్యక్షతను జరిగింది. సమావేశ ప్రారంభంలో విజయవాడ పార్లమెంటుసభ్యులు శ్రీ కె. యల్. రావు, పరిషత్తుసభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు.

గ్రామస్వచ్ఛంద సేవాదళం, కార్మికరక్షణ బ్యాంకులు జిల్లాలోని అన్నిగ్రామాలలో ఏర్పాటుకు ప్రభుత్వం పంపిన పథకం గురించి కార్యదర్శి బ్రహ్మాండం బాలకృష్ణమూర్తి సభ్యులకు వివరించారు.

బ్లాక్ తాలూకాస్థాయిల్లో వున్న రక్షణ సంఘాలే ఈ పథకాన్ని అమలుచేయాలనటం బాగుండలేదని దీనివల్ల పనిజరిగే అవకాశం వుంటుందా? అని సభ్యులు తమ సందేహం వెలిబుచ్చారు. ఈ నిమిత్తంలో కలెక్టరుతో సంప్రతించి అవసరమైనచో బ్లాకునంతూలా ఏర్పాటుచేస్తామని అధ్యక్షులు సభవారికి చెప్పారు. ఈ పథకం అమలు రక్షణసంఘాలకు మాత్రమే చెందుతుందని వారన్నారు. కమ్యూనిస్టుసభ్యులు తమకు రక్షణకార్యక్రమాలకు చెందినసంఘాలలో సభ్యత్వం యివ్వనందుకు తమ ఆవేదన వ్యక్తంచేశారు.

ఈసభలో, జిల్లాపోలీసు అధికారి ప్రసంగిస్తూ రైఫుల్ ఉపయోగించుటలో శిక్షణ యిచ్చేందుకు ఇటీవల యిక్కడ (బందరు) క్లబ్ ఏర్పాటుచేసామని, దీనికి ప్రజల ఆదరణ లభించుతున్నదని, సభ్యులను ఈ క్లబ్ కు ఆహ్వానించారు. సివిల్ డిఫెన్స్ శిక్షణ కేంద్రాలు ప్రభుత్వానివని వీరు చెప్పారు.

జిల్లాలోని గ్రామాలలో జనవరి 26నుండి అమలు జరిపే ఈ పథకం వివరాలు ఇవి:—

ప్రతిపంచాయితీ ఒక స్వచ్ఛంద సేవాదళం కార్మికరక్షణ బ్యాంకు ఏర్పాటు చేయాలి. వీటికి ముఖ్యమైన కార్యక్రమాలు మూడు. ఈ దళాలకు పోలీసు సబ్—యిన్‌స్పెక్టరుద్వారా శిక్షణ యివ్వబడుతుంది. శిక్షణకాలంలో పారితోషికం కూడా యిస్తారు.

18 సం॥లోపుగాని 50॥ మించని వయస్సు గలిగి శారీరకపుష్టి కలిగిన స్త్రీ, పురుషులు బచ్చికముగా ముందుకువచ్చి ఈ దళంలో సభ్యులుగా చేరవచ్చు. వెం 1 కి ఒక రోజు శ్రమదాన విరాళంతోను, అట్టిశ్రమదానము చేయలేనివారు యిచ్చే ఆ రోజు శ్రమదానము వకు సరిపడు ఆర్థిక విరాళములోను కార్మికరక్షణ బ్యాంకు పనిచేస్తుంది. ధూపనతిలేని కూలీలు మినహా మిగిలినవారు ఈ పద్ధతిలో పాల్గొనవచ్చునని ఆశిస్తున్నారు. ధూపనతిలేని కూలీలు ఒక రోజుకుమించి పనిచేసిన యెడల స్థానికరేట్ల పద్ధతిలో అదనంగా మజూరీసొమ్ము యిస్తారు.

(1) ఉత్పత్తి (2) ప్రజాబాహుళ్యము నకు విద్యగరుపుట (3) గ్రామరక్షణ ముఖ్య కార్యక్రమాలు

పొరుగింటికు ధూపములు వాగువేయుట కంపోస్టు తయారు, పండ్లు కాయకూరలు పండించుట వంటకెరుకు మొక్కలు నాటుట, మత్స్యపరిశ్రమ, ఇతర గ్రామ కార్యక్రమాలు నీటినదుపాయాలు పెంపొందించుట ఉత్పత్తికి చెందివుంటాయి.

19-1-63 నుండి 24-1-63 వరకు వివిధశాఖల అధికారులు దళపతికి శిక్షణ యిస్తారు.

కమ్యూనిటి రేడియో కేంద్రాలద్వారా ప్రజా బాహుళ్యములో విద్యగరుపుట. భారతదేశముపై చైనా దురాక్రమణ, భారతదేశపు వ్యాయమార్గము, భారతజాతి ప్రజాస్వామ్య విధానాలను గురించి బోధించుట;

గ్రామకాపలా, అగ్ని మాపకములనూ, ప్రథమచికిత్స, కవాతు నడుపియాలను సంరక్షించుట లాంటివి ఈ ముఖ్య కార్యక్రమాలు.

జిల్లా ప్రజారక్షణ సభ్యసంయుక్త ఉపసంఘంగా ఇది వుంటుంది. కలెక్టరు అధ్యక్షులు. జిల్లాపరిషత్తు అధ్యక్షులు ఉపాధ్యక్షులు, కార్యదర్శి సమావేశకర్తగా పరిషత్తు కార్యదర్శి, సభ్యులుగా, జిల్లా పోలీసు అధికారి, రివెన్యూ డివిజనుల ఆఫీసర్లు, విద్యాశాఖ అధికార్లు, వ్యవసాయ శాఖాధికారి, పశువైద్యశాఖాధికారి, సహకారసంఘాల డిప్యూటి రిజిస్ట్రార్లు, జిల్లా ఆరోగ్యశాఖాధికారి, స్త్రీ సంక్షేమశాఖ ఉద్యోగి, ప్రజా సంబంధాధికారి, పంచాయితీఆఫీసరు, అవసరమున్నచో చేర్చుకోబడేవారు ఈ జిల్లా సంఘంలో వుంటారు.

బ్లాకుస్థాయిలో ప్రస్తుతమున్న ప్రజా రక్షణ సంఘమే పనిచేస్తాయి.

గ్రామసేవకస్థాయి: పంచాయితీల అధ్యక్షులు, స్వచ్ఛంద సేవాదళాలకు చెందిన సభ్యులు, బ్లాకుస్థాయిలోని వు. ర. సంఘం అధ్యక్షులు వీటికి అధ్యక్షులుగా వుంటారు.

పంచాయితీస్థాయి: అధ్యక్షునితోనూ పంచాయితీసభ్యులు, వివిధ శాఖలు (గ్రామము)కు చెందినవారికి తగిన ప్రాతినిధ్యము యిచ్చి కో-ఆప్టు చేసుకుంటారు. పంచాయితీలోర్డు అధ్యక్షులు, అధ్యక్షులుగాను, దళపతి కార్యదర్శిగాను వ్యవహరిస్తారు. ఈ సంఘాలు పనిచేసేందుకుకూడా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించబడ్డాయి.

జిల్లాపరిషత్తు, జిల్లా ప్రజారక్షణ సంఘంయొక్క ఉపసంఘం పై కార్యక్రమాలకు కావలసిన ఒక ప్రణాళిక తయారుచేస్తారు.

తాలూకా రైఫుల్ శిక్షణ కేంద్రాలు

తాలూకా స్థాయిలో రైఫిల్ ట్రయినింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని శ్రీ కాకాని వెంకటరత్నం జిల్లా పోలీసు అధికారిని పరిషత్తు సమావేశంలో కోరారు. దీనిపై శ్రీ చెట్టి ప్రసంగిస్తూ ఆ విధంగా ఏర్పాటుకు ప్రస్తుతంలో అవకాశంలేదని, రైఫిల్ అసోసియేషను పేరుతో రిజిస్టరు చేసుకున్నట్లయితే అ సమీపంలోని సబ్—యిన్‌స్పెక్టరుద్వారా శిక్షణ యిప్పిస్తామన్నారు. ఇతర అధికారుల శిక్షణను ప్రత్యేకంగా ఒక కేంద్రం స్థాపించి చల్పిందిగా కలుపురు, సోలను అధికారిని కోరారు.

చిత్తూరు జిల్లాలో

చిత్తూరుజిల్లా పరిషత్తు సమావేశములో అధ్యక్షతను చిత్తూరులో సమావేశమై స్వచ్ఛంద సేవాదళాలు, శ్రామిక బ్యాంకుల నిర్మాణాన్ని గురించి చర్చలు జరిపారు. ప్రభుత్వం సూచించిన ఈ పథకం అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ఈ సంఘం అధ్యక్షులు, జిల్లాకలెక్టరు శ్రీ ఎం. గోపాలకృష్ణ పథకం వివరాలు చెబుతూ దేశంలోని అంగబలాన్ని అర్థబలాన్ని సమీకరించడానికి, చైనా దురాక్రమణలోని ప్రమాదాలను ప్రజలకు వివరించడానికిగాను ఈ పథకాన్ని ఉద్దేశించారన్నారు.

పశ్చిమగోదావరిలో

జిల్లాలో, గ్రామసీమలలో, రక్షణ విషయమై పెల్లుబికిన ఉత్సాహాన్ని వినియోగపర్చుటకు గ్రామీణ స్వచ్ఛందదళములను ఏర్పాటు చేయుటకు జిల్లా కలెక్టరు శ్రీ జి. ఆర్. వాయల్ ఈ క్రిందివారితో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు. అధ్యక్షుడు : జిల్లాకలెక్టరు, ఉపాధ్యక్షుడు! శ్రీ అల్లూరి బాపినీడు, కార్యదర్శి, జిల్లాపరిషత్తు కార్యదర్శి, వీరు గాక జిల్లా పౌర సంబంధాశాఖ అధికారితో సహా 15 గురు అధికారులు సభ్యులుగా ఉంటారు. (స్వ. వి.)

ప్రభుత్వ వైద్యకళాశాలల్లో సీట్లు: 600 నుంచి 800 కు హెచ్చింపు

తిరుపతి కళాశాల మినహా తతిమ్మా ఐదింటిలోనూ తలా 150 మందిని చేర్చుకోవాలని రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 10

దేశంలో ఏర్పడిన అవాంతర పరిస్థితిదృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ లో గల మొత్తం ఆరు ప్రభుత్వ వైద్యకళాశాలల్లో చేర్చుకునే విద్యార్థుల సంఖ్యను 600 నుండి 800 కు ప్రభుత్వం పెంచింది. ఈ విషయాన్ని ఇవాళ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ పత్రికావిలేఖరులకు వెల్లడించారు.

కొత్తగా - తిరుపతిలో ప్రారంభించిన శ్రీ వేంకటేశ్వర వైద్యకళాశాలతప్ప, తతిమ్మా ఐదు వైద్యకళాశాలల్లో తలా 150 మంది విద్యార్థులను చేర్చుకుంటారు. తిరుపతి వైద్యకళాశాలలో చేర్చుకునే విద్యార్థుల సంఖ్య 50 కి మాత్రమే పరిమిత మవుతుంది.

ప్రభుత్వ ఆధ్వర్యాన పనిచేసే ఆరు వైద్యకళాశాలలుగాక ప్రైవేటు యాజమాన్యం క్రింద మరో రెండు కళాశాలలున్నవి. ఒకటి కాకినాడలో, మరొకటి వరంగల్‌లో. ఈ రెండు కళాశాలల్లోకూడా విద్యార్థుల ప్రవేశ సంఖ్యను యజమానులు పెంచవచ్చు. ప్రభుత్వం అందుకు సమ్మతిస్తుంది కూడా.

ఈ గోష్ఠికి హాజరైన వైద్యశాఖల డైరెక్టరు మేజర్ కె. ఎస్. రావు, ప్రతిపక్ష ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల ప్రవేశ సంఖ్యను 200 వరకూ పెంచడానికి భారత ప్రభుత్వం అనుమతించిందని చెప్పారు. అయితే సదుపాయాలు తక్కువగా ఉన్నందున, 150 వరకు మాత్రం పెంచాలని ప్రభుత్వం అభిప్రాయ పడ్డట్లు కూడా ఆయన తెలియజేశారు.

ఇకనుంచీ ఏడాదికి ఇప్పటివలె రెండుపరీక్షలు గాకుండా మూడుసార్లు పరీక్ష ఉంటుందనీ, అదేవిధంగా వైద్యంలో పోస్టుగ్యాడ్యుయేట్ విద్యార్థులకు ఏటా రెండుసార్లు పరీక్ష జరుగుతుందని అవాంతరపరిస్థితిదృష్ట్యా ఈమార్పుకు రాష్ట్రంలోగల విశ్వవిద్యాలయాలు అంగీకరించాయని మేజర్‌రావు చెప్పారు.

ఇకనుంచీ వైద్యంలో ప్రీప్రొఫెషనల్‌కోర్సు అక్టోబర్ పరీక్షలో నెగ్గినవారు, మళ్లీ జూన్ జులై మాసాలవరకూ ఆగకుండా తమ తమ కళాశాలల్లో వెంటనేచేరి చదువు కొనసాగించడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుంది.

అవాంతర పరిస్థితివల్ల, వైద్యంవిషయంలో ఇంకా సంకల్పిన చర్యలేమిటో వివరిస్తూ, ఎం, బి. బి. ఎస్. విద్యార్థులు ఫైనల్ పరీక్షలో ఉత్తీర్ణులైన తర్వాత ఇంటర్న్‌షిప్ ఉండదని, అయితే హౌస్ సర్జన్‌షిప్ అందరికీ విధిగా ఉంటుందని, సైన్యంలో చేరితే, ఆ సర్వీసును హౌస్‌సర్జన్‌షిప్ విషయంలో లెఖలోకి తీసుకుంటామని మేజర్ రావు తెలియజేశారు.

ప్రతి వైద్య అధికారి, కనీసం మూడేళ్లపాటు సైన్యంలో పనిచేయాలని రెండేళ్ల క్రితమే ప్రభుత్వం నిశ్చయించినట్లు, ఈ నిర్ణయం ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో సైన్యంలో పనిచేయగల వైద్యాధికార్ల సంఖ్య 450 మంది నరకూ పెరిగిందని, ఇప్పటికప్పుడే ప్రభుత్వ కొలువులోఉన్న 200 మంది డాక్టర్లు సైన్యంలో పని చేస్తామంటూ ముందుకు వచ్చారని, త్వరలోనే వీరు సైన్యంలోకి నెడతారని మేజర్‌రావు చెప్పారు.

వీరిలో 70 మందిని పరీక్షచేయగా అందులో 50 మంది సైన్యంలో పనిచేయడానికి తగినవారని నిర్ధారణ అయినదని, వీరుగాక ప్రైవేటుగా వైద్యవృత్తి సాగిస్తున్న మరో 40 మంది డాక్టర్లు సైన్యంలో చేరతామని తెలియచేశారని, 120 మంది నర్సులుకూడా సైన్యంలో చేరతామని రాగా, వారిలో 70 మంది అందుకు తగినవారుగా తేలారని ఆయన అన్నారు.

భాయవు నర్సులను సైన్యంలోకి పంపితే ఏర్పడే ఇబ్బంది నెదుర్కొనడానికి రెండు జట్లుగా 300 మంది మహిళక నర్సులకు శిక్షణ ఇవ్వడానికి సంకల్పించాం. వీళ్లను యుద్ధరంగానికి పంపకుండా ఆస్పత్రులలో నియమిస్తాం. వీళ్లకు బదులు భాయవు నర్సులను యుద్ధరంగానికి పంపుతాం. ఎక్స్‌రేగైరాలలో వైద్యం కొంత తెలిసినవారికి శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. అని వెల్లడించారు.

ఆరోగ్యమంత్రి శివరామప్రసాద్, సైన్యంలో పనిచేయడానికి ముందుకువచ్చిన డాక్టర్ల విషయంలో ఆంధ్రప్రదేశ్‌దే అగ్రతాంబూల మన్నారు.

నెహ్రూ-చౌల సమావేశం

ఘనా ప్రతినిధి భావన

న్యూఢిల్లీ జనవరి 11: ఘనా ప్రతినిధి అట్టా నిన్నను ఇక్కడికి రాగానే నిమాన్రాశ్రయంవద్ద పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కొలంబో రాజ్యాల ప్రతిపాదనలపై ఢిల్లీలో జరిగే సమావేశపు ఫలితంపట్ల తన ఆశాభావాన్ని ప్రకటించారు.

చైనా-భారత సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కారం కాగల మార్గాలను కనుగొనడానికి వీలుగా నెహ్రూ-చౌల సమావేశం జరిగేటట్టు చేయాలని తాము ప్రయత్నిస్తున్నామనీ, ఈ విషయమై ప్రధాని శ్రీ నెహ్రూకు విజ్ఞప్తిచేయడానికే తామిచ్చటికి వచ్చామనికూడా శ్రీ అట్టా వివరించారు.

దానిమీద విలేఖరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ అట్టా సమాధానం చెబుతూ చైనా-భారత వివాదం మంచి చెడ్డల నిర్ణయం ప్రసక్తి తమకులేదని, కాగా నెహ్రూ, చౌలు సమావేశమై, తమకు తాముగా వివాదాన్ని పరిష్కరించుకొనేటట్టు చేయడమే తమ లక్ష్యమని స్పష్టంచేశారు.

విమానాశ్రయంవద్ద మంత్రి శ్రీ ఎ. కె. సేన్, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ, ప్రత్యేకకార్యదర్శి శ్రీ రాజేశ్వర దయాల్ ప్రభృతులు ఘనా ప్రతినిధివర్గానికి స్వాగతం చెప్పారు.

న్యూఢిల్లీ, జనవరి 10 : కొలంబో సమావేశం నిర్ణయాలపై సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే, ప్రధాని శ్రీ నెహ్రూ వర్ణించే సమయంలో రాజధానిలో ఉండటానికి పెకింగ్‌లోని భారతరాయబారి కార్యాలయం వ్యవహర్త డా॥ పి. కె. జెనర్జీ నేడు ఇక్కడకు వచ్చారు.

జూలైనుంచి విద్యార్థులకు నిర్బంధ సైనికశిక్షణ

మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ ప్రకటన: మద్రాసులో విద్యార్థిసైనికదళాల సమావేశం

మద్రాసు, జనవరి 10: విశ్వవిద్యాలయాలలోనూ, కళాశాలల్లోనూ చదువుకుంటున్న విద్యార్థులలో దేహదార్ఢ్యం కలవారందరికీ జులై మాసంనుంచి నిర్బంధ సైనికశిక్షణ ప్రారంభం కాగలదని జాతీయ విద్యార్థి సైనికదళాల డైరెక్టర్—జనరల్ మేజర్ జనరల్ వీరేంద్ర సింగ్ నేడు ఇక్కడ ప్రకటించారు.

అయితే ఈ కార్యక్రమం ప్రత్యేక భవనం ద్వారా కాక, విద్యాసంస్థలసహకారంతో అమలు కాగలదనికూడా ఆయన తెలియజేశారు.

లయోలాకళాశాల సభ మందిరంలో ఏర్పాటైన నగర విద్యార్థి సైనికదళాల సమావేశంలో శ్రీ వీరేంద్రసింగ్ ఈ విషయం చెప్పారు. వర్షం కురుస్తున్నా లెక్కచేయక సుమారు రెండువేలమంది విద్యార్థినీ, విద్యార్థి సైనికులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు : "విద్యార్థి సైనికదళానికి ఈ నాడు దేశంలో ప్రముఖమైన స్థానం ఉన్నది. ఇది ఒక పెద్ద జాతీయోద్యమం. దేశ సాయుధ బలాలకు కావలసిన సిబ్బందిని ఈ సంస్థ సమకూరుస్తుందనటంలో ఎట్టి సందేహంలేదు. దీని అర్థం ఈ దళంలో ఉన్న ప్రతివారు సైనికాధికారులు అవుతారని కాదు. ఎవరికి ఏ హోదా లభించినా, తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించటం అవసరం."

"ప్రస్తుత అసాధారణపరిస్థితిలో విద్యార్థి సైనికులు నిర్వహించదగుపాత్ర ఎంతో ముఖ్యమైనది. ఎమర్జన్సీ కమిషన్లకు అభ్యర్థులను ఎన్నుకొనటంలో వీరికి ప్రాధాన్యం ఉంటుంది. అయితే ఈ ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టుకునేముందు వీరు తమ చదువు పూర్తిచేసుకొనటం అవసరం."

"విద్యార్థి సైనికదళాలలో ఇకమీదట చేరే విద్యార్థులను ముందు ఎన్. సి. సి. రైఫిల్స్‌లో చేర్చుకుని రెండు సంవత్సరాలు శిక్షణ ఇస్తారు. ఆ తరువాత వారిని సైనిక, నౌకాదళాలకు తీసుకొనటం జరుగుతుంది. సీనియర్ డివిజన్‌లో ఉన్నవారినుండి సైనిక అకాడమీకి, ఎమర్జన్సీ కమిషన్లకు ఎన్నుకుంటారు."

"విద్యార్థి సైనికదళాల ఆధికారులు గురుతరమైన బాధ్యతను నిర్వహించవలసి ఉంటుంది. ఇకమీదట సైనికాధికారులకు బదులుగా వీరే శిక్షకులుగా పనిచేస్తారు. "త్వరలో ఇక్కడ అధికారుల శిక్షణకేంద్రం ఒకటి ఏర్పాటు అవుతుంది."

"సైనిక శిక్షణవల్ల విద్యార్థులకు శారీరకంగాను, మానసికంగానుకూడా ప్రయోజనం కలుగుతుంది. వారిలో క్రమశిక్షణ, నాయకత్వానికి అవసరమైన లక్షణాలు అభివృద్ధి చెందుతాయి. జీవితంలో ఇవి వారికి ఎంతైనా ఉపకరిస్తాయి. విద్యార్థినులకు కూడా ఈ శిక్షణవల్ల చాలా మేలు చేకూరుతుంది. వారు ఉత్తమ గృహిణులుగాను, తల్లులుగాను తయారు కావడానికి ఇది ఎంతైనా ఉపకరిస్తుంది."

మద్రాసు, పుదుచ్చేరి విభాగం విద్యార్థి సైనికదళాల డైరెక్టరు కమ్మోడోర్ ఎం. కె. పెచ్చే వందనసమర్పణం చేశారు.

ట్రక్కుతో ప్యాసింజర్ ఢీ

లారీడ్రైవరు మృతి: ఇద్దరికి గాయాలు

బొంబాయి, జనవరి 9 : భోపాల్‌ను 26 కిలోమీటర్లదూరంలో కావలేని ఒక లెవెల్ క్రాసింగ్‌వద్ద ఒక ట్రక్కుతో ప్యాసింజర్ రైలు ఢీకొన్న పరిణామంగా ట్రక్కుడ్రైవరు మరణించాడు. అందులోవున్న మరో ఇద్దరు గాయపడ్డారు.

ఈ రైలుబండి భోపాల్—ఉజ్జయినీ—రట్లామ్ ప్యాసింజరనీ ఫండాస్టేషన్‌వద్ద ఈ ప్రమాదం సంభవించిందనీ, పశ్చిమ రైల్వే ప్రధానకార్యాలయం నడొక ప్రకటన జారీ చేసింది. రైల్వేసిబ్బంది ఎవరూ యిందులో గాయపడలేదు.

ఖమ్మంలో కలరా

ఖమ్మం, జనవరి 4 : ఇప్పటికి ఒక్కవారం రోజులనుండీ ఖమ్మంలో వ్యాపించిన కలరా వ్యాధి ఇప్పుడిప్పుడే అదుపులోకి వస్తున్నది. ఆరోగ్యశాఖాధికారులు, తగినకృషి చేస్తున్నారు. ఇద్దరు ముగ్గురుమాత్రం మరణించినట్టు తెలుస్తోంది. (స్వ. వి.)

పరిశ్రమలు అభివృద్ధి కాకపోతే ముందుకు పోజాలము

బుచ్చిరెడ్డిపాలెం సభలో కేంద్రమంత్రి డా॥ గోపాలరెడ్డి ఉద్బోధ

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, జనవరి 10: భారతదేశంలో నేటికి 70 మంది వ్యవసాయముమీద జీవిస్తున్నారు. పరిశ్రమలు అభివృద్ధి కాకపోతే మనము ముందుకుపోలేము అని కేంద్ర సమాచార; బ్రాడ్‌కాస్టింగ్ శాఖమంత్రి నేడు బుచ్చిరెడ్డిపాలెం బహిరంగసభలో చెప్పారు.

డా॥ బెజవాడ గోపాలరెడ్డి నేటిఉదయం బుచ్చిరెడ్డిపాలెం పంచాయితీసమితి కార్యాలయానికి వచ్చారు. వారివెంట జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆనెం సంజీవరెడ్డి ప్రభృతులు వచ్చారు.

ఈ సందర్భంగా జరిగినసభకు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ డి. లక్ష్మీనరసారెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు.

డా॥ గోపాలరెడ్డి మాట్లాడుతూ యిలా అన్నారు: "జిల్లాలో సమితిపనులు జరుగుతున్నందుకు సంతోషిస్తున్నాను. నేడు పాఠశాలలు కావలసివున్నవి. నిర్బంధవిద్యను పంచవర్ష ప్రణాళికద్వారా అమలు జరుపుతున్నాము. ప్రజలెన్నుకుంటేనే పెత్తందార్లవుతారు. అన్నీ ఎన్నికల్ద్వారా జరుగుతున్నవి. అదే ప్రజాస్వామ్యం. గ్రామాలలో జీవనాధారాలు లేక ప్రజలు పట్టణాలు చేరుతున్నారు. వారికి జీవనాధారాలు ఏర్పరచాలి. అమెరికాలో నూటికి 6 మందివ్యవసాయంమీద జీవిస్తుంటే, భారత్‌లో నూటికి 70 మంది వ్యవసాయంమీద జీవిస్తున్నారు. పరిశ్రమలు అభివృద్ధి కాకపోతే మనము ముందుకు పోలేము.

తల్లి చన్నుద్రావి రొమ్ముగుద్దితే పూరకే వుంటామా? దురాక్రమణముండి దేశాన్ని రక్షించుకోవాలి."

తరువాత మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి కోదండరామస్వామి దేవాలయానికి వెళ్లారు. అక్కడ మంత్రి మంత్రిగారికి శ్రీ డి. ఎం. కె. రెడ్డి స్వాగతం చెప్పారు.

కమ్యూనిస్టుల దుర్నయాలు

మంత్రి గోపాలరెడ్డి హెచ్చరిక

నెల్లూరు, జనవరి 10: కొందరు కమ్యూనిస్టులు దేశరక్షణ కార్యక్రమాలకు సంపూర్ణంగా తోడ్పడుతామంటూనే, చైనీయులను సమర్థిస్తున్నారనీ, మాతృదేశ భద్రతకోసం అలాంటి వారిని ఒకకంట కనిపెట్టి ఉండటం అవసరమనీ కేంద్ర ప్రభుత్వ రేడియో సమాచారశాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి హెచ్చరించారు.

కొడవలూరుగ్రామంలో ఏర్పాటైన అస్పత్రికి, మాధ్యమిక పాఠశాలకు ప్రారంభోత్సవం జరుపుతూ వారు ఈ హెచ్చరిక చేశారు.

అస్పత్రి, మాధ్యమిక పాఠశాల ఏర్పాటు కావటంతో కొడవలూరు గ్రామ ప్రజలు గత 50 సంవత్సరాలుగా కంటున్న కలలు ఫలించాయి. ఈ సందర్భంలో జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ అస్పత్రికీ, మాధ్యమిక పాఠశాలకు శ్రీ గోపాలరెడ్డి సారంభోత్సవం జరపటం కొడవలూరు ప్రజల భాగ్యమన్నారు.

కొవ్వూరు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. (నివాసులురెడ్డి సభికులకు, మంత్రికి స్వాగతం చెప్పారు. (స్వ. వి.)

సిమెంటు గిడ్డంగుల మూసివేత

బొంబాయి, జనవరి 10 : సిమెంటు కర్మీ నివారించేందుకుగాను, బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన అన్ని సిమెంటు గిడ్డంగులను మహారాష్ట్ర ప్రభుత్వం మూసివేసింది.

నగర శివార్లలోని బోర్వీలిలో మున్సిపల్ ఆస్పత్రి నిర్మాణానికి కర్మీ సిమెంటు వాడినట్లు వార్తలు రావడంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది.

మున్సిపల్ గిడ్డంగులలో 3 నెలలకు సరిపోను 15000 టన్నులు సిమెంటుఉన్నదట.

దక్షిణాదిన పోకర్ ఫ్రెండ్‌షిప్ సర్వీస్

గవర్నర్ చే ప్రారంభోత్సవం

మద్రాసు, జనవరి 10 : డకోటాలస్థానే ఉత్తమమైన 'ఫ్రెండ్‌షిప్' లాంటి కొత్త రకం విమానాలు ప్రవేశపెట్టబడ్డందుకు ఆనందిస్తున్నానని మదరాస్ గవర్నర్ శ్రీ బిష్ణురామ్‌మేధీ, ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్, మద్రాసు—బెంగుళూరులమధ్య ఏర్పాటు చేసిన పోకర్ ఫ్రెండ్‌షిప్ సర్వీసుకు నిన్న సాయంకాలం మీనంబాకం విమానాశ్రయంవద్ద ప్రారంభోత్సవం జరుపుతూ చెప్పారు.

ఈ ఉత్సవానికి మదరాస్ శాసనపరిషత్తు అధ్యక్షుడు డా. పి. వి. రెడ్డియన్, ముఖ్యకార్యదర్శి శ్రీ యస్. కె. చెట్టూర్ ప్రభృతులు హాజరైనారు.

ప్రస్తుత అసాధారణ పరిస్థితిలో ముఖ్యంగా సైనికులకు సప్లయిలను అందజేయటంలో ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కార్పొరేషన్ చేస్తున్న సేవను గవర్నరు అభినందించారు.

ఏరియా మేనేజర్ (బొంబాయి) కెప్టెన్ డి. ఏ. సామంత్, గవర్నరుకు స్వాగతం చెప్పారు. ఐ. ఏ. సి. జనరల్‌మేనేజర్ శ్రీ యస్. మల్లిక్, గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, మార్చి ఆఖరుకు మరో మూడు పోకర్ ఫ్రెండ్‌షిప్ విమానాలను దక్షిణాది మార్గాల్లో ప్రవేశపెట్టజూస్తున్నామని తెలిపారు. ఈ విమానంలో కుటుంబంతోసహా ప్రయాణంచేసిన మైసూర్ ముఖ్యమంత్రి దీనిని చాలా శ్లాఘించాలని గూడా ఆయన చెప్పారు.

కొత్తరకానికి చెందిన యీ జంట ఇంజన్ పోకర్ ఫ్రెండ్‌షిప్ విమానంలో 40 మంది వరకు కూర్చోవచ్చు. గంటకు 240 మైళ్ల వేగంతో యిది ప్రయాణం చేయగలదు. ఎయిర్‌కండిషన్‌లాంటి ఆధునిక సౌకర్యాలు యిందులో అమర్చబడ్డాయి. రెక్కలు, కిటికీలకు పైభాగంలో అమర్చబడటంవల్ల లోపల కూర్చున్నవారికి అడ్డం లేకుండా బయటి దృశ్యాలు చూచే వీలుంటుంది.

రాజధాని వార్తలు

పరిశ్రమ నిర్వహణలో కార్మికులకు వాటా

శ్రీ మెక్నామర విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 10 : ఉత్పత్తిని పెంచటానికి పరిశ్రమ నిర్వహణలో కార్మికులు పాత్రవహించటం అవసరమని అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ కార్మికవిభాగం అధినేత శ్రీ బెర్త్రాం ఎన్. మెక్నామర నెల్లడించేశారు.

హిందూ మజ్దూర్ సభ ఉపాధ్యక్షుడు, శ్రీ బి. ఎస్. మహాదేవ్ సింగ్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కార్మిక ప్రతినిధులు సుద్దేశించి మాట్లాడుతూ వారు ప్రస్తుత తరుణంలో యజమానులు కార్మికులకు భద్రత, దేశభక్తి భావాలను కలిగించాలని ప్రతి స్థాయిలోనూ, కార్మికులను సంప్రతించాలని యజమానులు, కార్మికులు పరస్పరం బాగా అర్థంచేసుకోవాలని తెల్పారు.

కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి పెక్కుమంది కార్మికోన్నతోద్యోగులు హాజరయ్యారు. కార్మికమంత్రి గూడా ప్రసంగించారు.

పారిశ్రామిక ఒప్పందం తీర్మానం

సలహాసంఘం ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 10 : రాష్ట్ర కార్మికసలహాసంఘం నిన్నటిచట కార్మికమంత్రి, శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షతను సమావేశమై ఢిల్లీలో సవంబరు 3 వ తేదీన యజమానులు, కార్మికుల సంయుక్త సమావేశం ఆమోదించిన పారిశ్రామిక వప్పందపు తీర్మానాన్ని ధ్రువపరచింది.

ఈ తీర్మానంలో రక్షణకృషిని పెంపొందించటానికి అవసరమైన అంశాలన్నీ పొందుపరచబడి ఉన్నాయి.

కార్మిక కమీషనరు అధ్యక్షునిగా కార్మిక యజమాని ప్రతినిధులలో పారిశ్రామిక సంబంధాల సంఘాన్ని ఏర్పాటుచేయాలని కూడా సలహాసంఘం సూచించింది.

పరిశ్రమస్థాయిలో ఉత్పత్తి సంఘాన్ని ఏర్పాటుచేయాలని సంఘం నిశ్చయించింది. రాష్ట్రస్థాయిలో సత్వరోత్పత్తి సంఘం ఏర్పాటుచేయబడినట్లు సంఘానికి తెలియజేశారు. పారిశ్రామిక కార్మికులకు కొనుగోలు సహకారసంఘాలను కూడా ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనను కూడా సంఘం ఆమోదించింది.

చిత్రకళా ప్రదర్శనం

గుజరాత్ గవర్నర్‌చే ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 10: గుజరాత్ గవర్నర్, నవాబ్ మెహ్దీనవాజ్ జంగ్ నిన్న సాయంత్రం అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనస్థలంల

your guide to beauty
Nationals 'Kashmir'
ALL-IN-ONE TOILET AND TALCUM POWDER
Nationals (REGD.) 'Kashmir' SNOW & TALCUM POWDER
THE NATIONAL TRADING CO. BOMBAY 2. MADRAS 1

ఖమ్మం సెషన్సుకోర్టులో లాయర్ల బాయికాట్

కోర్టుభవనంలోని బార్ అసోసియేషన్ గది కాళీచేయడాన్ని గురించి వివాదం

(స్వకీయ విలేఖరి)

ఖమ్మం, జనవరి 8: స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులు, కేసులలో వాదించే నిమిత్తం, ఖమ్మం సెషన్సుకోర్టుకు వెళ్లడం లేదు. కొంతమంది ప్లీడర్లు తాము పుచ్చుకున్న వకాల్తాలను కూడా ఉపసంహరించుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఈ నెల 5 తేదీనుండి వకీళ్ళ ద్వారా కొనసాగుతున్న ఈ విధానానికి, 'సెషన్సుకోర్టు భవనంలో బార్ అసోసియేషన్ వారు ఉపయోగించుకుంటూ వున్న గదిని ఖాళీ చేయించడమే' కారణంగా తెలిసింది.

గత రెండురోజులనుండి, ఈ కోర్టులో విచారించబడవలసివున్న అభియోగాలు చాలా మట్టుకు వాయిదాలు వేయబడుతూన్నారనీ, ఈ అభియోగాలలో సంబంధం వున్న క్లయింటుల్లు తమ తమ కేసులలో అప్పీళ్ళు దాఖలుచేసుకోవలసి వున్నవారూ, ప్లీడర్లు దొరక్క దిగులుపడుతూన్నారనీ తెలుస్తున్నది.

ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కొమరగిరి సుందరరామారావు, ఈ విషయము గురించి ప్రస్తావిస్తూ, "ఇది కేవలం న్యాయవాదుల మానసికవేదన, వారికి ఎదురవుతున్న అసౌకర్యం, సాధక బాధకాల కారణంగా యేర్పడ్డదే కాని, దీనికి మరెలాంటి కారణం గానీ, నిర్బంధనంగానీ లేదు" అన్నారు.

స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులంతా; సెషన్సుకోర్టు – భవనంలో వారి ఉపయోగంలో వుంటూవున్న గదిని ఖాళీచేయించడం వల్ల, మానసికంగా చాలా వేదన ననుభవిస్తున్నారనీ, ఈ అసౌకర్యస్థితిలో తాము కేసులలో వాదించలే మనుకుంటున్నారనీ, న్యాయవాద సంఘంలోని సభ్యులు కొందరు తెలిపారు.

ఈ విషయం హైకోర్టు దృష్టికి తెచ్చే నిమిత్తం, ఒక ప్రతినిధివర్గం బయలుదేరుతున్నట్లు కూడా వీరు తెలిపారు.

15 నిముషాల్లో 5 బిల్లుల ఆమోదం

త్రివేండ్రం, జనవరి 10: కేరళ శాసనసభ నేడు 15 నిముషాలలో 5 బిల్లులను, చర్చించకుండానే ఆమోదించింది. సభ లేవవలసిన సమయానికి 10 నిముషాలు ముందుగానే సభవారు లేచారు.

5 వ బిల్లు ఆమోదించబడిన తరువాత సభ నాయకుడు, ముఖ్యమంత్రి అయిన శ్రీ ఆర్. శంకర్, మామూలుగా మధ్యాహ్నం 1 గంటకు సమావేశం వాయిదా వడటానికి గం కొద్ది నిముషాల కాలం వదలుకొని సభవారు లేవవచ్చునని సూచించారు.

ఎక్కువ బిల్లులపై చర్చకు సభ్యులు సర్వ సన్నద్ధంగా రాలేదని ప్రజాపోషరిన్సు సభ్యుడు శ్రీ కున్హిరామన్ నంబియార్ అన్నారు. సభాపతి శ్రీ అలెగ్జాండర్ పరాంబితదా సభను వాయిదా వేశారు.

ఢిల్లీలో ఆయుర్వేద విశ్వవిద్యాలయం

రాష్ట్ర ఆరోగ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10: భారత ప్రభుత్వము ఢిల్లీలో ఆయుర్వేద విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పదలచిందని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్ నేడిక్కడ ప్రకటించారు.

ఆయుర్వేద విశ్వవిద్యాలయము నెలకొల్పబడినప్పుడు, రాష్ట్రాలలో ప్రస్తుతమున్న ఆయుర్వేద కళాశాలలన్నీ, విశ్వవిద్యాలయానికి అనుబంధ కళాశాలలుగా చేయబడుతవి.

దేశమంతటా ఆయుర్వేద వైద్యబోధన ఒకేవిధంగా వుండేట్లు చూచేందుకై, కేంద్ర ప్రభుత్వము ప్రస్తుతము ఆయుర్వేద కళాశాలల పాఠ్యాంశాలనీ, గ్రంథసముదాయాలను తయారుచేస్తున్నది.

శుద్ధ ఆయుర్వేద విద్యాసంఘం ఏర్పాటు

అహమ్మదాబాదు, జనవరి 8: అఖిలభారత ప్రాతిపదికపై ఆయుర్వేద వైద్యవిద్యాభ్యాసానికి 4 ఏళ్లకు పైబడిన ఒక కోర్సును రచించటానికి కేంద్ర ప్రభుత్వం శుద్ధ ఆయుర్వేద విద్యా సంఘాన్ని ఏర్పాటు చేసింది. దానికి అధ్యక్షుడు గుజరాత్ ఆరోగ్యమంత్రి, శ్రీ మోహన్‌లాల్ వ్యాస్.

మార్చి 15 వ తేదీనాటికి సంఘం కేంద్రానికి తన నివేదికను సమర్పించవలసి యున్నది.

సంఘం సభ్యులు: పండిట్ హరిదత్ శాస్త్రి, బొంబాయి. ఆచార్య బద్రీవిశాల్ త్రిపాఠీ, కాన్పూరు, శ్రీ ఎన్. హెచ్. జోషి. బొంబాయి, శ్రీ ఆనంత్ త్రిపాఠీశర్మ, ఎం. పి, ఒరిస్సా, శ్రీ వైద్యసీతారాం మిశ్రా. జైపూర్, వైద్యరత్న పండిట్ శివశర్మ, బొంబాయి సభ్యుడు, కార్యదర్శిగా ఉంటారు. గుజరాత్ ప్రభుత్వం ఆయుర్వేద డైరక్టర్ అదనపు కార్యదర్శిగా పనిచేస్తారు.

పాలు, మాంసం, గ్రుడ్ల ఉత్పత్తి పెంచే ప్రత్యేక కార్యక్రమాలు

న్యూఢిల్లీ, జనవరి 10: రక్షణశాఖలో పనిచేసేవారి సత్వరావసరాలు తీర్చటానికి పట్టణప్రాంతాలలో ధరలస్థాయిని నిలబెట్టటానికి పాలు. మాంసం, గ్రుడ్ల ఉత్పత్తిని పెంచే ప్రత్యేక కార్యక్రమాలను కేంద్ర అహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది.

పాల ఉత్పత్తిని పెంచేచర్యల్లో 6 పాలను పాడిచేసే ఫ్యాక్టరీల స్థాపన, రాష్ట్రప్రణాళికల్లో చేర్చబడిన పశు సంరక్షణ ప్రాజెక్టుల సత్వర నిర్మాణం, పాలపథకాలు ఏర్పాటు చేయబడిన ప్రాంతాలలో 194 నిత్యోత్పత్తి పశు అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు మున్నగునవి ఉన్నాయి.

కోడిగ్రుడ్ల ఉత్పత్తిని పెంచటానికి 16 భారీ ప్రమాణపుగ్రుడ్లు. కోళ్ల ఉత్పత్తి, నిర్క్రియ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంకల్పిస్తున్నారు. అందులో తక్షణం 7 ప్రారంభింపబడతాయి.

ఢిల్లీ, బొంబాయి బెంగుళూరు, భువనేశ్వర్‌లోని 4 ప్రాంతీయ కోళ్ల పెంపక క్షేత్రాలను విస్తరిస్తున్నారు.

పేకేజి కార్యక్రమంక్రింద ఉన్న జిల్లాల్లో గాక ఎన్నుకోబడిన జిల్లాలో ధాన్యోత్పత్తిని ఎక్కువచేసే కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఈ కార్యక్రమాల్లో ఎరువుల వినియోగాన్ని ఎక్కువ చేయుటం, వృక్ష సంరక్షణ చర్యలు మున్నగునవి ఉంటాయి.

రైతులకు అప్పులివ్వటానికి తగు ఏర్పాట్లు చేస్తారు. విస్తరణ కార్యక్రమాలకు అదనపు సిబ్బందిని నియమిస్తారు.

సుమారు 40 పట్టణాలలో పళ్ళు, కాయగూరలను అధికంగా పండించే పథకం రచించబడింది. విత్తనాలు, మొక్కలు, ఎరువులు మున్నగునవి సరఫరా చేయాలని సంకల్పిస్తున్నారు.

రెండు సమన్వయ సంఘాలను ఏర్పాటు చేయవలసిందిగా మంత్రిత్వశాఖ రాష్ట్రాలను కోరింది. ముఖ్యమంత్రి అధ్యక్షునిగా రాష్ట్ర మంత్రిమండలిలో వ్యవసాయోత్పత్తి ఉప సంఘాన్ని అధికార స్థాయిలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని మంత్రిత్వశాఖ కోరింది.

జిల్లా, బ్లాకుస్థాయిల్లో స్థానికసంఘాలు, పరిపాలనా సిబ్బందిమధ్య కార్యనిర్వహణలో సత్సంబంధాలు ఉండటానికి సమర్థులతో కూడిన చిన్నసంఘాలను నెలకొల్పవలసిందిగా మంత్రిత్వశాఖ రాష్ట్రాలను కోరింది.

హిందీ సాంకేతిక పరిభాష

ప్రభుత్వశాఖలకు దేశీయాంగశాఖ తాఖీదు

న్యూఢిల్లీ, జనవరి 9: కేంద్ర విద్యా న్యాయశాఖలు తయారుచేసిన హిందీ సాంకేతిక పరిభాషను అభ్యసించవలసినదిగా దేశీయాంగ శాఖ, ప్రభుత్వశాఖల నన్నిటినీ కోరింది.

తూర్పు గోదావరిజిల్లాలో వ్యవసాయాభివృద్ధి కృషి

జిల్లాపరిషత్తు స్థాయిసంఘాల నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జనవరి 4: రసాయనిక ఎరువుల సంపిణీని సమితులద్వారా జరిపించాలని, రైతులు ఎలక్ట్రిక్ మోటారులు, ఆయిల్ ఇంజనులు కొనుటకు అప్పులను సమితుల ద్వారా రూ 50,000 ల వరకు మంజూరు చేయించాలని తూర్పు గోదావరిజిల్లా పరిషత్తు స్థాయీసంఘాలు నిర్ణయించాయి.

జిల్లా కలక్టరు డాక్టరు రాం వేపా అధ్యక్షతన పరిషత్తు కార్యాలయంలో వీని సమావేశాలు జరిగాయి. పరిషత్తు అధ్యక్షులు శ్రీ తోట రామస్వామికూడా ఈ సమావేశాలలో పాల్గొన్నారు. స్థాయీసంఘాల సమావేశాలలో కింది నిర్ణయాలుకూడా జరిగాయి.

భీమవరపు కోటనుంచి సూరవురాజుపేట వరకు కంకరరోడ్డు వేయడానికి 30 వేలు మంజూరు. జిల్లాపరిషత్తు హైస్కూళ్ళు, మిడిల్‌స్కూల్సుల స్పెషల్‌ఫీజుల మిగులునిధులను జాతీయరక్షణనిధికి ఇవ్వడం, మెరక్రాంతాలలో నట్టిపీపరకంకింద 210 బావుంత్రవ్వకం, రూ. 30,380 అవ్యయంతో అడ్డతీగల తాలూకాలో చెరువుల మరమ్మతు, అయిదు గ్రామాలలో 447 మంది హరిజనులకు ఎ. 33–85 సెంట్లుభూమిని ఇళ్లస్థలాలకు కేటాయింపు, మల్లవరం, గెడ్డనాపల్లి, వీరవరం, గణపవరం, రాయుభూపాలపట్నం, కుతుకులూరు గ్రామాలలో మిడిల్ స్కూళ్లను అప్‌గ్రేడ్ చేయడం; చేబ్రోలు, ధర్మవరం, పాలంపూరు, ద్వారపూడి గ్రామాలలో మాధ్యమిక పాఠశాలల ఏర్పాటు.

సంపదల కేంద్రీకరణ

నివారణకు బిల్లు తేవాలని ఆలోచన

న్యూఢిల్లీ, జనవరి 9: సంపద ఒక్కచోటే కేంద్రీకరించబడడానికి దారితీసే విధానాలకు స్వస్తి చెప్పేందుకు బ్రిటన్‌లోని పరిమిత సంపద చట్టం, అమెరికాలోని షెర్మన్‌చట్టం పద్ధతులపై ఒక చట్టం భారత్‌లో కూడా అమలుపరచదగునని మహాలనొబిస్ కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చెయ్యవచ్చునని తెలుస్తున్నది.

రెండేళ్ళక్రితం నియమించబడిన ఈ కమిటీ తాము ప్రభుత్వానికి అందజేయగల నివేదికకు తుది మెరుగులు దిద్దేందుకు జనవరి 24 వ తేదీన సమావేశమౌతున్నది.

ఆర్థికరంగంలో శీఘ్ర అభ్యుదయం సాధించబడుతున్నప్పుడు, అందులో అత్యవసర పరిస్థితి ఏర్పడివున్నప్పుడు ఆర్థికశక్తి ఒకచోట కేంద్రీకరించబడి వుండడం సహజమేనని కమిటీలోని ఆర్థిక ప్రవీణులు అభిప్రాయపడుతున్నారు. అయితే అమిత కేంద్రీకరణ కూడదని వీరి అభిప్రాయం.

చట్టాన్ని రూపొందించే ముందు వివిధ శాఖలలో ఇందుకు సంబంధించి అమలులోవున్న చట్టాలను పరిశీలించి మార్గం చూపేందుకు ఒక సంఘాన్ని నియమించడం అవసరమని ఓనుకొంటున్నారు. —నాఫెన్]

నేపాల్ - పాకిస్తాన్ రవాణా సదుపాయాలు

ఖట్మాండూలో పాక్ మంత్రి చర్చలు

ఖట్మాండూ, జనవరి 10: పాకిస్తాన్ వాణిజ్యమంత్రి శ్రీ వహీదుద్ జమాన్ నిన్న ఇక్కడకు వచ్చారు. వారు ఇక్కడ మూడు రోజులు ఉంటారు.

తూర్పు పాకిస్తాన్‌లోని చిటగాంగ్ రేవులో రవాణా సదుపాయాలు కల్పించవలసిందని నేపాల్‌చేసిన విజ్ఞప్తిని గూర్చి చర్చించడానికి శ్రీ వహీదుద్ జమాన్ ఇక్కడకు వచ్చినట్లు తెలిసింది.

ఈ సందర్భంలో నేపాల్ పాకిస్తాన్ దేశాల మధ్య త్వరలోనే ఒక ఒప్పందం కుదరవచ్చునని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

ఢాక్కాలోకూడా రవాణా సదుపాయాలు కావాలని నేపాల్ కోరుతున్నట్లు తెలిసింది.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.

హండిత ఉగ్రశాలావార్యులవారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-17

అడ్వాన్సు పొందండి
300, 600 లేక 1200రూ॥, 50వ.పై 1రూ॥లేక 2 రూ॥చొప్పున ప్రతిరోజూ, రెండు యేండ్లలో తిరిగి చెల్లించువద్ధతిపై పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయండి.
SUJATA (Pvt) LTD., (40), Qutab Road, Delhi.

నుభాంత చలన చిత్రము
దగ్గు నివారించబడును
నా దగ్గు తరింద లేనంత ఎక్కువైంది నేను నరితైన పని చేశాను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ ఫీహా కోసం నేనొక నా మండుల వ్యాపారి వద్దకు వెళ్లితిని. ఈ దురితైన పెప్స్ బిళ్లలను తప్ప రించుచుండగా, నా దగ్గు మాయమైంది.
అందరి క్షేమకర అవిరుద్ధ క్రీములను ఏర్పాటుచేయనని. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్‌ను ఎల్లప్పుడూ దగ్గి ఉంచుకొంటున్నాను.
పెప్స్
గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గులు, రొమ్ము పరిశెమలు, గొంతు నొప్పులు, జలుబులకు. మండల వ్యాపారులందరి వద్దను దొరకును.
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,
సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, 86, నైనియప్పనాయకన్‌వీధి, మద్రాసు—3.



వెండితెర నవలలోను, ఇతర ఆకర్షణలలోను నిండిన శేషాన్ పబ్లికేషన్సువారి "సినిమాలు - కథలు" పత్రిక చదవండి. విడి నంచిక ఒక రూపాయి. మధు బుక్సు, విజయవాడ-2.